గోలకొండ పత్రిక
హైదరాబాదు (దక్కన్)

చందా వివరాలు:
సంవత్సరమునకు రు. 25-0-0
అర్ధ " 13-0-0
మూడు మాసాలకు 6-12-0

సంపుటము 11
సంచిక 67
పేజీలు 4
విడిపత్రిక 0-1-0

హైద్రాబాద్ 11-3-1957 సోమవారం

తెలంగాణ జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

అమ్మకమునకు
విద్యాశాఖాధికారి గారికి పాఠశాలల నుండి నమర్పించ వలసిన నెలవారి పట్టిక ఫారములు (తఖ్తా మాహానా) ఇంగ్లీషు భాషలో మా వద్ద దొరుకును.
మేనేజరు
గోలకొండ పత్రిక.

పంజాబ్ శాసనసభలో కూడ కాంగ్రెసుకు పరిపూర్ణ మెజారిటీ

కాంగ్రెసుకు అధికారం హస్తగతమైన నాల్గవ రాష్ట్రం

న్యూఢిల్లీ, మార్చి 10

భారతదేశ వాయవ్య సరిహద్దు రాష్ట్రమైన పంజాబ్ శాసనసభలో కూడ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ కాంగ్రెసుకు లభించినది. ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యిట్టి మెజారిటీ ఇంతకుముందే కాంగ్రెసుకు లభించటం పాఠకులకు విదితమే

అయితే పంజాబ్ ప్లానింగ్ మంత్రి, పెప్సూ మాజీ ముఖ్యమంత్రి అయిన శ్రీ బిక్రమ్ సింగ్ సూరజ్ మల్ నియోజకవర్గంలో ఓడిపోయారు- అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ బలపర్చిన శ్రీ మహేందర్ సింగ్ అనుచరుడు విజయాన్ని సాధించాడు- అయితే అదే నియోజకవర్గంలో రిజర్వుడు స్థానం కాంగ్రెసుకు లభించింది-

జలంధర్ ఉత్తర నియోజకవర్గములో ఉపమంత్రి రాంకిషన్ పై జనసంఘ అభ్యర్థి లాల్‌చంద్ విజయాన్ని సాధించాడు.

పంజాబ్ మంత్రి విజయం

అయితే మరో మంత్రి శ్రీ ప్రొబోధ్‌చంద్ర సుర్దాన్పూర్ ద్విసభ్య నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నుకోబడినారు. రిజర్వుడు స్థానంలో మాజీ కార్మిక మంత్రి చౌదరి సుందర్ సింగ్ గెలిచాడు.

మైసూరు మంత్రి విజయం

మైసూరునుండి నేడు గెలుపొందిన నలుగురు కాంగ్రెసు అభ్యర్థులలో రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ ఎం. వీరప్పగౌడ గెలుపొందాడు-

పంజాబ్‌లో పార్టీల బలాబలాలు

నేటి సాయంత్రం వరకూ ప్రకటించబడిన ఫలితాలలో మొత్తము 154 గురు సభ్యులుండే పంజాబ్ శాసనసభలో కాంగ్రెసు 79, కమ్యూనిస్టు 5, జనసంఘం 5, ప్రజాసోషలిస్టుపార్టీ 1, సమ్మిళిత సమాజవాది 1, స్వతంత్రులు 6 గురు ఉన్నారు- ఇంకనూ 57 స్థానాల ఫలితాలను ప్రకటించవలసియుంది-

ఒరిస్సాలో

కటక్, మార్చి 10: నేటి సాయంత్రం వరకూ వెల్లడియైన ఫలితాలలో కాంగ్రెసుకు 26, గణతంత్ర పరిషత్ 16, ప్రజాసోషలిస్టు పార్టీ 2, కమ్యూనిస్టుపార్టీ 1, జార్ఖండ్ పార్టీ 4, స్వతంత్రులు 3గురు గెలుపొందారు- మొత్తం 140 స్థానాలలో 52 స్థానాలఫలితాలు ప్రకటించబడినవి-

వివిధ పార్టీల బలాబలాలు

నేటి సాయంత్రం వరకూ ఎల్లవరకు దేశ సమాచారం ప్రకారం వివిధ రాష్ట్రాల నుండి లోకసభకు ఎన్నుకోబడిన 47గురిలో కాంగ్రెసు 40, ప్రజాసోషలిస్టుపార్టీ 1, కమ్యూనిస్టుపార్టీ 1, ఇతర పార్టీలు 1, స్వతంత్రులు 4గురు ఉన్నారు- నేటి సాయంత్రంవరకూ ప్రకటించబడిన 10-6 శాసనసభా స్థానాలలో (కాం)755, ప్రజాసోషలిస్టుపార్టీ 75, కమ్యూనిస్టుపార్టీ 45, భారతీయ జనసంఘం 23, ఇతరపార్టీలు 42 స్వతంత్రులు 136 గురు ఉన్నారు-

నేటి రాత్రివరకూ ప్రకటించబడిన ఫలితాలలో వివిధ పార్టీల బలాబలాలు:

ఆంధ్రప్రదేశ్

కాంగ్రెసు 16, నిమ్నజాతి సమాజ్ 1, ప్రజాపార్టీ 1, స్వతంత్రులు 3 మొత్తం 21-

అస్సాం

కాంగ్రెసు 59, ప్రజాసోషలిస్టు 7, కమ్యూనిస్టుపార్టీ 4, స్వతంత్రులు 11, మొత్తం 81-

బీహారు

కాంగ్రెసు 12, ప్రజా-సో- 1, జనతాపార్టీ 2, మొత్తం 15.

మధ్యప్రదేశ్

కాంగ్రెసు 166- ప్రజా-సో- 13, జనసంఘం 9, హిందూమహాసభ 4, కమ్యూనిస్టుపార్టీ 2, ఆర్. ఆర్. పి- 2, స్వతంత్రులు 15- మొత్తం 208.

రాజస్థాన్

కాంగ్రెసు 38, జనసంఘం 3, ఆర్ ఆర్-పి- 3, స్వతంత్రులు 10, మొత్తం 54-

ఉత్తరప్రదేశ్

కాంగ్రెసు 143- ప్రజా-సో- 24, కమ్యూనిస్టులు 4, స్వతంత్రులు 32- (ఒక సోషలిస్టుతోసహా), జనసంఘం 5 మొత్తం 214.

పశ్చిమబెంగాల్

కాంగ్రెసు 9, కమ్యూనిస్టు 2, ప్రజా-సో-2, ఎస్.పి-ఎస్- 1, స్వ 2, మొత్తం 16-

కేరళలో కమ్యూనిస్టుల ఆధిక్యత

త్రివేంద్రం, మార్చి 10

కేరళలో కమ్యూనిస్టుపార్టీయే మిగిలిన పార్టీలన్నవి ఎక్కువ సీట్లను సంపాదించినా- నేడు వెల్లడియైన 5 ఫలితాలలోనూ పార్టీలబలాబలాలు విడివిడిగా ఉంటే: కమ్యూనిస్టులు 27, కాంగ్రెసు 20, ప్రజాసోషలిస్టు పార్టీ 8, స్వతంత్రులు 2. ఇంతవరకూ ఫలితాలు ప్రకటించబడిన స్థానాలు 57.

సూయజ్ కాలువ సుంకం ఎగవేత ప్రతిపాదన

పాశ్చాత్యరాజ్యాల ప్రతిపాదనకు ఈజిప్టు తిరస్కృతి

కైరో, మార్చి 10

సూయజ్ కాలువ గుండా నౌకలు వెళ్ళుటకు చెల్లించవలసిన సుంకంగూర్చి పాశ్చాత్య రాజ్యాలుచేసిన ప్రతిపాదనను ఈజిప్టు తృణీకరించింది.

ఇది ఈ సుంకంలో 50 శాతము తగ్గిస్తుంది అని మిగతా సగభాగం ఈ కాలువ సమన్యాయపై ఒక అంగీకారం జరిగే వరకు అంతర్జాతీయ బ్యాంకులో జమకట్టాలని సూచించినది.

ఈజిప్టు సమాచారశాఖ ప్రధాన అధికారి అబ్దుల్ ఖాదర్ హాతిమ్ ఒక పత్రికా ప్రకటనలో పశ్చిమ రాజ్యాలు చేసిన ఈ ప్రతిపాదన 1888 లో సూయజ్ కాలువను మార్చి తీసుకొన్న ఒప్పందానికి విరుద్ధమని పేర్కొన్నారు. కాలువ సుంకం చెల్లించకుండా ఉండటానికి ఈ రాజ్యాలు చేస్తున్న ప్రయత్నం కాన్‌స్టాంటినోపుల్ ఒప్పందానికి విరుద్ధమని ఈయన వివరించారు. ఈజిప్టు తన న్యాయమైన హక్కులను భంగపరుచుకోడాన్ని ఎన్నటికీ సహించబోదు అని ప్రకటించాడు.

భర్తపై గెల్పు

అంబాలా, మార్చి 10

ఒక శ్రీమతి తన భర్తపై ఎన్నికలలో విజయించినది.

భాటిండా జిల్లాలోని జైతు నియోజకవర్గం నుండి శ్రీమతి జగదీశ్ కౌర్ (స్వతంత్ర) పంజాబ్ శాసనసభకు ఎన్నికైనట్లున్నప్రకటించబడింది. ఆమె తనభర్తయైన ప్రస్తుత కాంగ్రెసు శాసన సభ్యుడు సర్దార్ మహిందర్ సింగ్‌పై మరో కమ్యూనిస్టు అభ్యర్థిని ఆమె ఓడించినది. ఆమెకు భర్త కంటె 2,672ఓట్లమెజారిటీ వచ్చింది.

ఆమె మరో నియోజకవర్గం నుండి తన భర్త సోదరుడైన ఫరీద్‌కోట రాజాతో కూడ పోటీ చేస్తున్నది.

లోకసభకు శ్రీదాతార్ ఎన్నిక

బొంబాయి, మార్చి 10

దేశీయ వ్యవహారాల కేంద్ర ఉపమంత్రి వి- ఎన్- దాతార్ లోకసభకు వెల్లాం పార్లమెంటరీ నియోజక వర్గంనుండి ఎన్నికయినారు- వీరు ప్రజాసోషలిస్టు మరియు భారతీయ జనసంఘ అభ్యర్థులపోటీ ఓడించారు.

గమనిక

నగరంలో జనరల్ ఎన్నికల కారణంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదు.

గో. ప. మే.

నేటి పోలింగ్

222 అసెంబ్లీ నియోజక వర్గాలలో

న్యూఢిల్లీ, మార్చి 10

రేపు మార్చి 11 వ తేదీన వివిధ రాష్ట్రాలలో 14 పార్లమెంటు, 222 రాష్ట్ర శాసనసభ నియోజక వర్గాలలో కొత్తగా పోలింగ్ ప్రారంభమవుతుంది. ఆ నియోజక వర్గాలనుండి లోకసభకు 18 గురు, రాష్ట్ర శాసన సభలకు 279 మంది ఎన్నుకోబడవలసియుంది.

రేపు పోలింగ్ జరిగే ప్రదేశాలలో బొంబాయి నగరం, హైద్రాబాద్ నగరం, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రకూడ చేరియున్నవి.

నిరర్థ నియోజకవర్గం

స్వతంత్ర అభ్యర్థి మత్స్యంరెడ్డి ఎన్నిక

హైద్రాబాదు, మార్చి 10

నిర్మల్ నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు స్వతంత్ర అభ్యర్థి శ్రీ మత్స్యంరెడ్డి ఎన్నుకోబడినారు.

ఓట్ల వివరాలివి: మొత్తం ఓట్లు 56,937- పోలైన ఓట్లు 23,031-
మత్స్యంరెడ్డి (స్వ) 9,493
నాగేశ్వర రెడ్డి (స్వ) 4,839
ఆర్- దేశ్‌పాండే (కాం)8,700

యువకునిఆత్మహత్య

నాగపూర్, మార్చి 10

రామ్‌దులారేసింగ్ అను మధ్యప్రదేశ్ విధానసభలో రిపోర్టరుగా పనిచేయు యువకుడు పక్షవాతపు ఎడమభాగంలో తుపాకిగుండు తగిలి పడిఉండుట నీటబుద్ధి గాయపుదులోవిజారాన్ని కలుగచేసినది- తనకు కడుపద్ద 12 బోర్ పిస్తోలు కలదు- విచారణ ప్రారంభించిన పోలీసులు ఇది ఆత్మహత్య కన్న అన్యథా కాదని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో తుదిఘట్టంపోలింగ్

నగర నియోజక వర్గాల నుండి మంత్రులు శ్రీవి.బి. రాజు, మెహ్దీనవాజ్‌జంగ్‌లపోటీ

హైద్రాబాద్, మార్చి 10

రేపు మార్చి 11 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో చివరి ఘట్టం పోలింగ్ జరుగుతుంది. రాష్ట్ర శాసనసభకు 25 గురిని, లోకసభకు 37 గురిని సుమారు మూడున్నర లక్షల మంది ఓటర్లు ఎన్నుకోవలసి ఉంది.

భద్రాచలం నియోజకవర్గం నుండి శాసనసభకు జరిగే ఉపఎన్నికలో శ్రీమతి వాణీ రామారావు (కాంగ్రెసు)తో శ్రీ రామయ్య (కమ్యూనిస్టు) పోటీచేస్తున్నారు.

తెలంగాణ మంత్రులు ఐదుగురిలో ఇరువురు శ్రీ వి. బి. రాజు అసఫ్‌నగర్‌లో, నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్ జూబిలీహిల్స్ నియోజకవర్గములో శాసనసభకు పోటీ చేస్తున్నారు.

ఈ క్రింది శాసనసభా నియోజకవర్గాలలో లోకసభకు అభ్యర్థుల్ని ఎన్నుకోవడానికి మార్చి11వపోలింగ్ జరుగుతుంది:

పెద్దపల్లి, జాగిత్యాల, పాలకొండ, చీపురుపల్లి, భీమునిపట్నం, కోడవరం, యెలమంచిలి, భద్రాచలం, రాజోలు, కొవ్వూరు, కావలి, పల్లెగూడెం, నందిగామ, విజయవాడ, తెనాలి, గుంటూరు, నరసారావుపేట, అమ్మనబ్రోలు, మార్కాపురం, కొండేపి, ఆత్మకూర్, గూడూరు, తిరుపతి, పుంగనూరు, అనంతపూర్, ఉరవకొండ, పెనుకొండ, ఆదోని, నందికొట్కూరు-

అసెంబ్లీ నియోజక వర్గాలు

భద్రాచలం: శ్రీమతి వాణీరామారావు (కాం), రామయ్య (కమ్యూ)

పినపర్తి: పద్మనాభరెడ్డి (కాం) పోటీ లేకుండా ఎన్నికైనారు.

కొడంగల్: అమ్మయారెడ్డి(కాం) దత్తాత్రేయరావు (ప్ర సో), విఠల్ రావు (పి-డి-ఎఫ్).

సుల్తాన్‌బజార్: భానుదేవ నాయక్ (కాం), వెంకటరంగం (ప్ర-సో-) రామస్వామి (స్వ), లక్ష్మణరావు కర్నెలక్కర్ (స్వ).

జేగంబజార్: కె. వి. నర్సింగరావు (కాం) పోటీ లేకుండా ఎన్నుకోబడినారు.

అసఫ్‌నగర్: వి-వి- రాజు (కాం) మహ్మద్‌రఫియుద్దీన్ అబ్దుల్ రషీద్ (ప్ర-సో) అబ్దుల్ రహమాన్ (స్వ), పందేమాతరం రామచంద్రరావు (స్వ).

హైకోర్టు: గోపాలరావు ఎక్బోటే (కాం), రామూర్ ఉమ్‌రావుసింగ్ (స్వ), సత్యనారాయణ (స్వ), ఉస్మాన్‌సాలె (స్వ), డా॥ ఎస్. ఎం-జైనూర్య(స్వ)

మూల్‌పేట: మీర్ అహ్మద్‌అలీ ఖాన్ (కాం), ఖుదీజా అలం (పి-డి-ఎఫ్-), వి- నరసింహారావుకర్ణ (స్వ), నయద్ హనన్ (స్వ)

యాకుత్‌పూర్: మహబూద్‌ఖాన్ అహ్మద్‌ఖాన్ (కాం), ఖుర్షీద్ హనన (పి-డి-ఎఫ్-), శ్రీమతి సాదత్ అమీరాబీ (స్వ)

పత్తర్‌ఘట్టి: శ్రీమతి మానూమాన్ సింగ్ (కాం), అక్బర్ హనన (పి-డి-ఎఫ్-), రామమూర్తి నాయుడు (స్వ)

ముషీరాబాద్: కొత్తూరి సీతయ్య గుప్త (కాం), కె. సోమయాజులు (ప్ర-సో-)

సికింద్రాబాద్ నగరం: కె-ఎస్-నారాయణ (కాం), కె-వెంకటేశు (వ)-సో-), వి. పుల్లిభార్గవరావు (స్వ)

సికింద్రాబాద్ కంటోన్మెంట్: వి- వి- గురుమూర్తి (కాం), వి- జగన్నాథం (వ)- సో-)

జూబిలీ హిల్స్: (ద్విసభ్య) జి రవీ: నవాబ్ మెహిదీ నవాజ్ జంగ్ (కాం), గుండవరపు భానుశంకరరావు(పి-డి-ఎఫ్-), వి రామారెడ్డి వ(స్), రిజర్వుడు: శ్రీమతి నిమ్మిశాకేం (కాం), వి-కాశీ దాస్ (వ)-సో-), శ్రీమతి వి-అళా దేవి [స్వ]

కాచిగూడ: అప్పారావు ఘట్కార్ (కాం), వి- శివలింగప్ప (స్వ)

అంబర్‌పేట: మహ్మద్‌రహీముద్దీన్ (కాం), బన్నమయ్య (స్వ)

నిజామాబాద్- బాదర్ మహమ్మద్ (కాం), సత్యనారాయణరావు(ప్రజా పార్టీ) గంగారెడ్డి (స్వ), కె అంజా రెడ్డి (స్వ)

ఆదిలాబాద్: భోజారెడ్డి (కాం), రఘునాథ్‌రావు (పి-డి ఎఫ్-)

మైదారం: వై- హనుమంతరావు, (కాం), జి లక్ష్మారెడ్డి (పి-డి-ఎఫ్-)

కరీంనగరం. కె- చొక్కారావు (కాం), సి-హెచ్- వెంకట్రావు రావు (పి-డి ఎఫ్), కె- పరసినములు (కమ్యూనిస్టు) కొమ్మన్న పెద్దరేమన్), కె- గౌతమరావు (స్వ)-

దోమకొండ: శ్రీమతి కమల(కాం), అనంతరెడ్డి [పి-డి-ఎఫ్], రాంరెడ్డి [స్వ], వి- మల్లారెడ్డి [స్వ] భూమాత [స్వ]-

వరంగల్: మీర్జాపురుకూర్ బేగ్ [కాం], ఎ- సత్యనారాయణ [ప్ర-సో-]

భద్రకాళీ: జి- హయగ్రీవాచారి [కాం], వి- ఉమా రెడ్డి (ప్ర-సో)

డోర్నకల్: ఎస్- రామచంద్రారెడ్డి [కాం], టి- సత్యనారాయణ రావు [పి-డి-ఎఫ్], వి- భాషన్ [ప్రజాపార్టీ], సి-హెచ్- సుందర రామయ్య [స్వ]

మధిర: బొమ్మకంటి సత్యనారాయణరావు [కాం], ఎస్- ప్రసాదరావు [పి-డి-ఎఫ్], కె- లక్ష్మీ నర్సయ్య [ప్రజా పార్టీ]

దేవరకొండ [ద్విసభ్య]: జి-నారాయణరెడ్డి [కాం], కాంతారెడ్డి [స్వ], పి- పార్వతరెడ్డి [పి-డి-ఎఫ్-] రిజర్వుడు ఎ- లక్ష్మయ్య [కాం], వి- చంద్రయ్య [పి-డి-ఎఫ్-] పి- లక్ష్మయ్య [స్వ]

లోకసభకు ఎన్నికలు

హైద్రాబాద్. వినాయకరావు విద్యాలంకార్ [కాం], కిషనచంద్ [ప్ర-సో-], సి- శ్రీనివాస [స్వ]:

సికింద్రాబాద్. అహ్మద్ మొహియుద్దీన్ [కాం], ఎస్-వి-గిరి[ప్ర సో]

నిజామాబాద్: కాళోజీ రామేశ్వర్ [కాం], జి- రాజారాం [సోషలిస్టు].

ఇంకనూ రేపు పోలింగ్‌జరిగే లోకసభ నియోజకవర్గాలివి: మహబూబ్‌నగరం [ద్విసభ్య], అదిలాబాద్, కరీంనగరం [ద్విసభ్య], వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నల్లగొండ [ద్విసభ్య] శ్రీకాకుళం, రాజమండ్రి [ద్విసభ్య] విశాఖపట్నం, కోలుగొండ [ద్విసభ్య], కాకినాడ [ద్విసభ్య], ఏలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు [ద్విసభ్య], అనంతపురం, హిందూపురం, ఆదోని, కర్నూలు.

ఏప్రిల్1 నుండి క్రొత్త స్టాంపులు, కార్డులు

దశాంశపద్ధతిలో

కొత్తఢిల్లీ, మార్చి 10

ఏప్రిల్ మొదటితేదీనుండి దశాంశపద్ధతి నాణెములు ప్రవేశపెట్టబడుటంతో పోస్టు మరియు టెలిగ్రాఫ్‌శాఖ క్రొత్త తపాలాబిళ్ళలు కార్డులు, కవర్లు విక్రయించగలదు- ఈ క్రొత్తవి మరుసటి విక్రయంలోకి వచ్చేంతవరకు పాతవి విలువల భేదం లో ఒకేసారి వాడవచ్చు బడుతుంది.

క్రొత్త తపాలాబిళ్ళలు ఒకనయాపైసా 2 నయాపైసలు 3 నయాపైసలు 5 నయాపైసలు 6 నయాపైసలు 10 నయాపైసలు, 13 నయాపైసలు విడుదలచేయబడుతవి

ఇప్పటిరూపాయి 2 రూపాయలు 5 రూపాయలు 10 రూపాయి 15 రూపాయల తపాలా బిళ్ళలు యథాప్రకారమే ఉంటాయి-

ఇన్‌లాండ్ పోస్టుకార్డు 5 నయాపైసలు, రిజిస్టరు కార్డు పన నయాపైసలు, లోకల్ పోస్టుకార్డు మూడు నయాపైసలు లోకల్ పోస్టుకార్డు రిజిస్టరు కార్డు 6 నయాపైసలు ఇన్‌లాండ్ లెటర్ పన నయాపైసలు రిజిస్ట్రేషన్ కవర్ 73 నయాపైసలు ఎయిరోగ్రాములు 20 నయాపైసలు 50నయాపైసలు 75 నయాపైసలు-

ఒకే ఒక ఓటు

కర్నూలు, మార్చి 10

పూర్వ ఆంధ్రరాష్ట్ర రాజధాని అగు కర్నూలులో ఎన్నికల్లో పురుషుల పోలింగ్ బూత్‌లో ఒకే ఒక ఓటరు తనఓటు వేశాడు. యిక్కడ లోకసభకు మార్చి 7వ తేదీన పోలింగుజరిగింది- ఈ బూత్ 887 మందిఓటర్లకుగాను విస్తరించబడింది. ఇదే ప్రాంతంలో పురుషుల బూత్ నందు 25 మంది ఓటర్లు తమహక్కును ఉపయోగించుకున్నారు- దీనికిందగల ఓటర్ల సంఖ్య 1256 ఈ పట్టణంలో పగటున పోలింగు 20 శాతము మాత్రమే జరిగి బదులు పంగనామంపెట్టినట్లు ఒక కాగితంమీద వ్రాయబడింది.

ఈదిన్నాం అభ్యర్థిని వ్యతిరేకిస్తున్న చిన్నం ఓటరుతన పోటీ చేస్తున్న ఆ అభ్యర్థి నచ్చకపోవడం వలన తన అసమ్మతిని తెలియచేయటకు ఈ కాగితాన్ని వేశాడు.

బొంబాయి ఉప మంత్రిణి ఓటమి

మరికొన్ని ఎన్నికల ఫలితాల వెల్లడి

బొంబాయి, మార్చి 9

బొంబాయి శాసనసభ యెక్క కక్షిణ సతారా ద్విసభ్య నియోజకవర్గంలో అడ్డన కాంగ్రెసుఅభ్యర్థులు ఓటమిచెందారు- నేటి తీరయం అధికారంగా వెల్లడి అయిన ఫలితాలు ఇలా ఉన్నాయి:-

వి-ఎన్- మోరె (సంయుక్తమహారాష్ట్రవాది) 44493, విఠల్‌రావు దేశ్‌ముఖ్ (కాంగ్రెసు) 24197- రిజర్వుడీటు పి-టి-జుధాలే (ఎస్-పి-ఎఫ్) 43953, ఎం-డి- సత్పుటే (కాంగ్రెసు) 23798

అహమ్మదాబాద్ నగరపు ఎల్లిస్ బ్రిడ్జి నియోజకవర్గంలో జనతా పరిషత్ అభ్యర్థి పాంఘీరసంఘీ మంత్రి శ్రీమతి ఇందుమతిజేకుర్ లాల్ ఓటమి పొందింది. గంగపత్రంగోకల్‌దాస్ (జనతాపరిషత్) 26740, శ్రీమతి ఇందుమతిజేకుర్ లాల్ (కాంగ్రెసు) 15540. బొంబాయి శాసన సభకు పోటీచేసి ఓటమిచెందిన మంత్రులలో శ్రీమతి ఇందుమతి రెండవవారు.

ఆర్-కె- కాడా (కాంగ్రెసు) విదర్భలోని యోత్‌మల్ నియోజకవర్గంనుండి బొంబాయి శాసనసభకు ఎన్నికయినారు. ఆర్. కె. కాడా [కాంగ్రెసు] 23371, ఆర్.ఆర్- కమలియా [పి ఎస్-పి] 12241 ఓట్లు వచ్చాయి-

నాగపూర్ జిల్లా కోటల్ నియోజకవర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి ఎస్-డి- గడమ్ ఎన్నికయినారు. ఎస్-డి- గడమ్ [కాంగ్రెసు] 31297 ఎస్-హెచ్. దేశముఖ్ (స్వతంత్ర) 18490

బ్యాలెట్ పెట్టెలో పంగనామం!

మద్రాస్, మార్చి 10

సేలం నియోజక వర్గంలోని ఒక బ్యాలెట్‌పెట్టెలో ఓటు రాకపోవడానికి కారణం అభ్యర్థిని వ్యతిరేకిస్తున్న ఓటరు తన అసమ్మతిని తెలియచేయటకు ఈ కాగితాన్ని వేశాడు.

కాంగ్రెసుకు అధికారం హస్తగతమైన నాల్గవరాష్ట్రం

లోకసభకు ఆజాద్ ఎన్నిక

అంబాలా, మార్చి 10

కేంద్ర ప్రభుత్వ విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ నుర్గాం నియోజక వర్గంనుండి లోకసభకు ఎన్నికైనట్లు నేడు ప్రకటించబడింది.

ఆయనకు 1,90,221 ఓట్లురాగా అతనితో పోటీచేసిన జనసంఘఅభ్యర్థి మూల్‌చంద్‌కు 95,553ఓట్లువచ్చినవి.

ప్రధాని నెహ్రూకు అత్యధిక ఓట్లు

అలహాబాద్, మార్చి 10

ప్రధాని నెహ్రూ లోకసభకు పోటీచేస్తున్నఫుల్పూర్ ద్విసభ్య నియోజకవర్గంలో నేటిసాయంత్రంవరకూ లెక్కించిన ఓట్లలో క్రిందివిధంగా వచ్చినవి-

జవహర్‌లాల్ నెహ్రూ [కాం], 73,660 శివధర్ పాండే [జనసంఘ] 11,157 సీతారాంశేఠ్ [స్వ] 9045-

రిజర్వుడుస్థానంలోకూడ కాంగ్రెసుఅభ్యర్థికే అత్యధికఓట్లులభించినవి- ఓట్లలెక్కింపు రేపుతిరిగి ప్రారంభమౌతుంది.

హైద్రాబాద్, మార్చి 10

నిజామాబాద్ నియోజక వర్గం నుండి శాసనసభకు పోటీ చేస్తున్న తన సోదరుడు శ్రీ గంగారెడ్డిని బలపరుస్తూ కాంగ్రెసు వ్యతిరేక కార్యకలాపాలలో నిమగ్నమవుతున్న నిజామాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పరోత్తంరెడ్డి నేడు సస్పెండ్ చేశారు.

కేంద్రార్థిక మంత్రి శ్రీటి.టి. కృష్ణమాచారి విజయం

దక్షిణ మద్రాసు నియోజకవర్గంనుండి

మద్రాసు, మార్చి 10

కేంద్ర ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తన ప్రత్యర్థులు శ్రీ బాలసుబ్రహ్మణ్యం, హెచ్. డి. రాజాలను ఓడించి దక్షిణ మద్రాసు నియోజకవర్గం నుండి లోకసభకు ఎన్నుకోబడినట్లు నేటిరాత్రి ప్రకటించబడింది.

శ్రీ కృష్ణమాచారికి 81,390 ఓట్లు రాగా, ద్రావిడమున్నేత్ర కజగం అభ్యర్థి శ్రీ పి. జాలసు బ్రహ్మణ్యంకు 71,254 ఓట్లు, శ్రీ హెచ్. డి. రాజా (స్వ)కు 24,516 ఓట్లు వచ్చినవి.

శ్రీ కృష్ణమాచారి నియోజకవర్గములో ఫలితం ఎలా ఉంటుందోనని దేశమంతా ఎదురుచూచారు. ఓట్ల లెక్కింపు ప్రారంభంలో శ్రీ జాలసుబ్రహ్మణ్యంకే ఎక్కువ ఓట్లు లభించినట్లు కనిపించినది.

1952 లో కూడ శ్రీ కృష్ణమాచారి అదే నియోజకవర్గంనుండి లోకసభకు ఎన్నికైనాడు.

కమ్యూనిస్టుల దౌరన్యం

ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలకు గాయాలు

మహబూబాబాద్, మార్చి 10

పి. డి. ఎఫ్. కార్యకర్తలు ఎదుర్కొనడం వలన గత రాత్రి ముగ్గురు కాంగ్రెసు కార్యకర్తలకు గాయాలు తగిలినవి. గాయపడిన వారిలోఒకవ్యక్తిని చేర్చుకొన్నారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

నేడు-నేడు

శ్రీ ఖాసా సుబ్బారావు

భారతదేశంలో సహాయ నిరాకరణోద్యమం అతి ఉచ్చస్థాయిలో కొనసాగిన రోజులలో జాతీయ ప్రయోజనాలను భంగపరిచే వర్గ ప్రయోజనాలు,మత దురభిమానాలు మచ్చుకైనాలేవు- జాతీయ శ్రేయస్సాధనఅన్నే మహాదాశయంకోసం ప్రజలందరూ కలిసిమెలిసి పని చేశారు అందువల్ల సంకుచిత దురభిమానాలు, వర్గవిచక్షణ తెరమరుగున పడిపోయాయి. మహాత్మాగాంధి గుజరాతీ వైశ్యుడైనా, ప్రాంతీయ కులాభిమానాలకు అతీతుడై భారత జాతి ఏకైకనాయకుడుగా అన్ని వర్గాల, మతాల ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నాడు నాడు భారతజాతి పురోభివృద్ధికి ప్రారంభమైన నిర్మాణాత్మకకృషి భారత ప్రజల సమైక్యతకు ప్రతిబింబం.

గతచరిత్రను ఒక్కసారి స్మరణకుతెచ్చుకుంటే, నా స్మృతి పథంలో మెలగే తొలిసంఘటన రష్యా-జపాన్‌యుద్ధం ఆయుద్ధంలో రష్యాపై జపానుగెలుపు దేశంలోని యావజనులలో నవ చైతన్యాన్ని రేకెత్తించింది.

పశ్చిమరాజ్యాల దాస్య శృంఖలాలనుంచి విముక్తి పొందాలనే భావం ప్రజలలోతొలిసారిగా తీవ్రంగా ఏర్పడింది ఈ స్వాతంత్ర్య పిపాస తొలిసారిగా బెంగాలులో పాదుకొన్నది శ్రీ అరవిందమోష్ స్వాతంత్ర్య శంఖారావాన్ని తొలిసారిగా పూరించాడు ఆరోజులలో ఆయన 'వందేమాతరం' అనే ఆంగ్ల దినపత్రికకు సంపాదకత్వం నిర్వహిస్తున్నాడు ఆరోజులలో ఆపత్రికకల ఒక కానీఅని నాకు బాగా జ్ఞాపకం. కానీ ఆ రోజులలో యువకులమైన మాకు ఆ కానీ దొరకడమే ఎంతోకష్టమయ్యేది చిన్నపిల్లలకు డబ్బు విలువతెలియదనే సిద్ధాంతంగల తల్లిదండ్రులకు [illegible] మేము కొందరంచేరి ఒకక్లబ్బు ఏర్పాటుచేసుకొని, ఆపత్రిక కొనడానికి అవసరమైనడబ్బును వసూలు చేసేవాళ్ళం ప్రతిరోజుసాయంత్రం బడి వదిలిపెట్టగానే ఊరుచివర ఒక నిర్జనస్థలంలోచేరి, ఒకరు ఆ పత్రికను చదువుతూంటే,మిగిలినవాళ్ళందరమూ శ్రద్ధగావినేవాళ్ళం-అందులోని అనేకవిషయాలు మాకుసరిగా బోధపడకపోయినా, ఆ పత్రికలోని విషయాలను వింటూన్నంతసేపు జాతీయ వ్యవహారాలలో మేమూ పాల్గొంటున్నట్లుగా అనిపించేది అవిధంగా మాలో స్వాతంత్ర్య పిపాసతొలిసారిగా రేకెత్తింది

ఆరోజులలో ఉపాధ్యాయులు యిప్పటికంటె కడుబీదస్థితిలో వుండేవారు అయితే వారు ప్రజలగౌరవ మర్యాదలకుపాత్రులై, సంఘంలో మంచి పలుకుబడికలిగి వుండేవారు విద్యార్థులు తమగురువులను విశేష భక్తి, ప్రేమలతో గౌరవించేవారు ఆరోజులలో హెడ్మాస్టర్నిచూస్తే అందరికీ గడగడే నగరాలలో విశ్వవిద్యాలయాలు ఏర్పడినతర్వాతనే విద్యార్థికీ, అధ్యాపకులకీమధ్యవుండే అగాధం తొలగిపోయింది ఉదాహరణకు ప్రెసిడెన్సీ కళాశాలలోకి తొలిసారిగా అడుగుపెట్టిన విద్యార్థికి పై ప్రాణాలు పైనే ఎగిరిపోయినట్లనిపించేది. అక్కడివిద్యార్థులు దుస్తులను ధరించడంలోనేమి, రీవిలోనేమి అధ్యాపకులను ఒక్కొక్కప్పుడు మించివుండడంవల్ల పల్లెటూరునుంచి కొత్తగా ఆ కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థికి విద్యార్థులెవరో, లెక్చరర్లుఎవరో, ప్రిన్సిపాళ్లుఎవరో తెలుసుకోవడం కష్టమయ్యేది.

ఆరోజులలో కళాశాల అధ్యాపకవర్గంలో యూరోపియనులు ఎక్కువకుండి వుండేవారు. బ్రిటిషు విశ్వవిద్యాలయాలలో తక్కువరకం అధ్యాపకులకు సైతం ఇక్కడివిద్యాశాఖలో ఉన్నతపదవులు లభించేవి భారతీయులైనవారు మహామేధావులు, సమర్థులయినానరే, ఎన్నోసంవత్సరాలు కష్టపడ్డా, పైఉద్యోగాలు లభించడమనేది చదురుగా సంభవించేది భారత ఉపాధ్యక్షులు డాక్టర్ యస్- రాధాకృష్ణన్ ప్రెసిడెన్సీ కాలేజీలో పని చేసినప్పుడు ఆయన అసిస్టెంటు ప్రొఫెసరు పదవిని దాటలేకపోయారు.

మద్రాసునగరం ఈనాడు ఆధునికంగా ఎంతో పురోభివృద్ధిచెందినా, ఆనాటి అందచందాలు, యిప్పుడు మచ్చుకైనాకన్పించవు నలభైసంవత్సరాలక్రింపట మద్రాసునగరంలో మోటార్లులేవు గుఱ్ఱపుబగ్గీలు,ఆనాటి గొప్పవారి వాహనాలు- ధనికులలో నాగరకులైనవారు ఒంటిగుఱ్ఱపుబగ్గీలను ఎక్కేవారు. వారు స్వయంగా కళ్ళెము చేతబూని ఎంతో చాకచక్యంతో బగ్గీలను తోలేవారు సాయంకాలం మెరీనాబీచ్. చూడముచ్చటగావుండేది నాగరికులు, ధనికులు అయిన స్త్రీ, పురుషులు అందంగా అలంకరించుకొని నాజూకైన దుస్తులుధరించి గుఱ్ఱపు సార్టులలోను, విక్టోరియాలలోను బీచి ఒడ్డున విలాసంగా విహరించేవారు. రోడ్డుచివరన గుఱ్ఱపుస్వారీ చేయడానికి ప్రత్యేకరస్తా వుండేది ప్రొద్దున, సాయంత్రం అనేకమంది అక్కడ గుఱ్ఱపుస్వారీచేశారు

గాంధీప్రభావం

దైనందినజీవితం సుఖంగా, ప్రశాంతంగా కొనసాగుతుండగా, ఈ శతాబ్దం రెండవదశాబ్దిలో మహాత్మాగాంధి రాజకీయరంగంలోకి ప్రవేశించడంతో ఈ సుఖజీవనానికి భంగంకలిగింది మహాత్మాగాంధి సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించినప్పుడు, ఒకగడువులోగా స్వాతంత్ర్యాన్ని సంపాదించవచ్చుననేవిశ్వాసం ఆయనకుక్కడికేకుండేది- మహాత్ముని వారపత్రిక ''యంగ్ ఇండియా'' ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కలిగించింది యంగ్ ఇండియాపత్రిక భారతప్రజలకు మార్గదర్శిగా పనిచేసింది. మహాత్ముడు దృఢవిశ్వాసంతో, హృదయపూర్వకంగా రచనలుసాగించి, ప్రజలకుఅందించినందున ఆయన వాక్కు ఆబాలగోపాలానికి వేదవాక్కు అయింది

గాంధీ ఉద్యమ సందర్భంలో జైళ్ళకువెళ్ళిన లక్షలాదిప్రజలలో నేనుకూడావున్నాను ఆరోజులలో జైలుకువెళ్ళడానికి కొంత ధైర్య సాహసాలుఅవసరమయినాయి జైలు నివాసంఅంటే బయటప్రపంచంతో సంబంధంవుండేది కాదు లోపల ఏమిజరిగేదీ బయటివారికి తెలియడానికి అవకాశంవుండేదికాదు- జైళ్ళలోవున్నవారిపై హింసాత్మక దర్యలు ఎన్నైనాచేసేవారు మహాత్ముని ఆదేశానుసారం జైళ్ళకువెళ్ళేవారిసంఖ్య పెరగడంతో, జైలుజీవితంలో మార్పువచ్చింది జైలు వార్డర్లు, పోలీసువారికి హృదయపరివర్తనంఏర్పడి ఖైదీలను హింసించడంమాని తమవార్డులను జాగ్రత్తగా రక్షించుకొనేవారు. వెనుక అనరాలేకుండా కుటుంబాలనువిడిచి జైళ్ళకువెళ్ళిన బీదప్రజలపాట్లు వర్ణించడానికి వీలులేదు వారు జైళ్ళలోపడే మనోబాధలకు పరిహారంఅంటూ లేనేలేదు.

నాకు వ్యక్తిగత సంబంధంవున్న ఒక సంఘటనను యిక్కడ పేర్కొంటున్నాను- అది 1932 వ సంవత్సరంలో మార్చినెల- శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు వ్యవస్థాపకుడుగా, సంపాదకుడుగావున్న ఆంగ్లదినపత్రిక ''స్వరాజ్య'' లో నేను అప్పుడు అసిస్టెంటు ఎడిటరుగా వుండేవాణ్ణి విదేశ వస్త్రములకాణాలముందు ఆరోజున పికెటింగుజోరుగా సాగుతోంది. మొదట్లో ఆ ఉద్యమంలో చేరడానికి నిరాకరించాను కాని ప్రతిరోజూ నేనుఆఫీసుకువెళ్ళి వస్తూంటే చిన్నచిన్నపిల్లలను పోలీసులు నిర్దాక్షిణ్యంగా చావబాదడం చూస్తూవుండేవాణ్ణి దెబ్బలకు తట్టుకోలేక వారు క్రిందపడిపోయిన తర్వాతకూడా పోలీసులు వారిని కొట్టేవారు అదృశ్యాలనుచూచినహింసలేక, ఈదురాగతాలను మాన్పడానికి పోలీసువారిమీద తిరుగబడ్డాను- సుమారు ఒకడజనుమంది పోలీసులు ఇనుపపొన్నులుగల పేము బెత్తాలతో నన్ను కొట్టసాగారు. నా చొక్కాచెనుకవైపు పూర్తిగా పీలికలైపోయి,వీపుమీద తోలుఊడి, ఎర్రటిపుండుపడి భరించలేని బాధ కలిగింది- అక్కడినుంచి పారిపోదామా అనిపించిందికాని, నాలో ఆత్మవిశ్వాసం ప్రకోపించి, పారిపోకుండా ధైర్యంగా అక్కడేనిలబడిపోయాను ఇంకా కొలదిక్షణాలు పోలీసువారు నన్ను హింసించివుంటే నేను అక్కడే ప్రాణాలు వదలవలసివచ్చేది ఆసమయంలో నాకు ఒకవిషయం స్ఫురణకువచ్చింది కఠినహృదయం గలవ్యక్తిఅయినా, ఆయన మనల్ని చితకకొడుతూవుంటే, మనం ప్రతిఘాతానికితలపెట్టక, ఓర్పువహించివుంటే, ఆయన తనంతట తాను కొట్టడం మానేసి దళవస్తుంది ఆరోజున యీసిద్ధాంతమే నన్నురక్షించింది- కొన్నిరోజులతర్వాత నన్ను కొట్టిన పోలీసుపార్టీ నాయకుడు నన్నుకలుసుకొని, ఆరోజు తాను చేసినపనివల్ల మనశ్శాంతి లేకుండాపోయిందనీ, తన పశ్చాత్తాపాన్ని వెల్లడించారు

ఈసంఘటన ఆరోజులలో పెద్ద అలజడిని కలిగించింది ఆరోజున నేనూ,నాతోపాటు దెబ్బలుతిన్న నానహోదరుడు శ్రీ ఓ- పి- రామస్వామి జనరల్ ఆస్పత్రిలో రాజవైద్యాన్నిపొందాము నేను ఆస్పత్రిలోవుండగా ఎక్కువరోజులు స్పృహలేకుండావున్నాను ఆ సమయంలో మద్రాసునగరంలో పర్యటిస్తున్న లోథియన్‌కమిషనుసభ్యులు యీసంఘటననుగురించి తెలుసుకొని ఆస్పత్రికివచ్చి మమ్మల్నిచూచి, పోలీసువారిచర్యకు తమ అసమ్మతిని లండనుకు కేబులుద్వారా తెలియచేయడంతో, మద్రాసు వీధులలో చిన్నవారిని పోలీసులు హింసించడం మానేశారు

పై సంఘటన సంభవించినప్పుడు నేను స్వరాజ్య అనే ఆంగ్ల దినపత్రికలో పని చేస్తున్నాను. సహాయ నిరాకరణోద్యమానికి ఆ పత్రిక జీవం పోసింది. వ్యాపారదృష్ట్యా ఆ పత్రిక ఎన్నడూ విజయవంతము కాలేదు సంపాదకీయ రంగములో వారి కళేబరాలను గుర్తుపట్టడము, లేదా చనిపోయిన టువంటిగాని, హత్యగావింపబడినటువంటి గాని వ్యక్తి పేరును ఉపయోగించుకొంటూ తిరుగుతున్న నేరస్థుని బట్టబయలు చేయడం సాధ్యమవుతుంది.

ప్రాచీనకాలాలలోకి పర్యటనలు

డాక్టర్ జిరాసిమోవ్‌తో ఒకసారి మాట్లాడి, అతని స్టూడియోలోని శిల్పాలను పరిశీలించినట్లయితే, ఆకర్షవంతమైన చిత్రాలతోకూడిన ఒక చారిత్రక నవలను చదువుతున్నట్లనిపిస్తుంది

ఆయన తయారుచేసిన శిల్పాలు, గత 500,000 సంవత్సరాల కాలములో మానవజాతి పరిణామము యొక్క చరిత్రను తెలియజేస్తాయి- యూరోపు, ఆసియా, ఆఫ్రికాలలో దొరికిన పురాతనశిలాజాలను బాగా పరిశీలించి రెండువందల ప్రాచీన మానవుల తలల విగ్రహాలను తయారు చేశాడాయన సినాన్త్రోపస్, నియన్డర్‌తాల్, క్రో-మాగ్నాన్ మానవులు, శిలాయుగం, కంచు, ఇనుము యుగాల మానవుల శిరస్సులతో పాటు, చారిత్రిక నాయకుల శిరస్సులుగూడా ఆ శిల్పసముదాయములో ఉన్నాయి

అజేయమైన శక్తిని ప్రసరింపజేస్తూఉండే విశేత తామెర్లేన్ భయంకర స్వరూపాన్ని, ప్రాచ్యానికి చెందిన మహామేధావి, కవి, గణితశాస్త్రవేత్తఅయిన అవిసెన్నా ఇబ్న-సీనా విగ్రహాన్ని అక్కడ మీరు చూడగలరు యారోస్లావ్ మురీ) (జ్ఞాని) లోతుగా ఆలోచిస్తున్న అతని కండ్లలో మీ వైపు చూస్తుంటాడు- ఈయన తయారుచేసిన 11 వ శతాబ్దపు ఒక కీవ్ రాజు విగ్రహము, ఈమధ్య కీవ్ లోని సెయింట్ సోఫియా చర్చిలో బయటపడిన ఆ రాజు చిత్రంతో ముమ్మూర్తులా సరిపోలిఉన్నదని చెల్లడయింది. ఆ చర్చిలోని ఒక కుడ్యచిత్రంలో ఒక గుంపురుధ్య, నరిగా జిరాసిమోవ్ తయారు చేసిన విగ్రహాన్ని పోలిన వృద్ధుని మూర్తే మనకు రాజదుస్తుల్లో కనబడుతుంది.

జిరాసిమోవ్ (క్షమధ్య అతని శిష్యులుగూడా)ఇలాంటి ఫలితాలను యెలా సాధించగలుగుతున్నారు?

ఉపయోగింపబడే పద్ధతులు

30 సంవత్సరాల నిర్విరామమైన కృషిపైన ఆధారపడి ఉన్నాయి ఈ విజయాలు-మానవ శరీరశాస్త్రమును, మానుషశాస్త్రాన్నీ బాగా అధ్యయం చేసినమీదట పుర్రెయొక్క స్వరూపానికీ, శిరస్సుయొక్క మృదువైన మాంసపు పొరలకు మధ్య అవినాభావ సంబంధం ఉన్నదనీ నిర్ణయానికి వచ్చారు,జిరాసిమోవ్ మృదువైన మాంసపు పొరల దళసరితనము పుర్రెయొక్క- యేదో ఒక భాగముయొక్క ఒకేస్థ లక్షణాలపై ఆధారపడిఉంటుంది- ముఖంలోని చిన్న కండరాల ''బలద్వేషం'' యింతవిభిన్నంగాఉన్నా, నైవ్యవన్నీ అన్నినందర్భాలలోను అక్తిగత ముఖ లక్షణావళికలకు సంబంధించి ఉంటాయి

జిరాసిమోవ్ ఈ తలల విగ్రహాలను తయారు చేసేటప్పుడు ప్రతియొక్క దానిని విడిగా తీసుకొని దాని కవళికలనునిర్ణయించి తయారు చేస్తారు ఈ విధంగా తలల విగ్రహాలను తయారు చేసేటప్పుడు, తన పాశ్చాత్య సహదరులు ''జాతినిబట్టి లక్షణ నిర్ణయం'' చేసే పక్షపాతధోరణిని ఈయన త్రోసిపుచ్చుతారు ఆధునిక మానవునిలో వివిధ జాతుల లక్షణాలు బాగా కలసిపోయిఉన్నాయి గాబట్టి, ఇప్పుడు అస్తిత్వంలో లేనట్టి 'కల్తీలేని రకము' మూసతో తలల విగ్రహాలను తయారు చేయడం సరియైన పద్ధతికాదని ఆయన అభిప్రాయపడుతున్నారు. ఆయన యెప్పుడూ పుర్రెయొక్క విశిష్ట లక్షణాలను, మృదువైన మాంసపు పొరలనుబట్టే వ్యక్తిగతంగా ప్రతియొక్క విగ్రహంయొక్క కవళికలను నిర్ణయించి తయారు చేస్తారు

కొద్దిరోజుల్లో సోవియట్ తజికిస్తాన్‌లో వర్ధంతి జరుగబోతున్న పదవ శతాబ్దపు ప్రఖ్యాత తజిక్ కవిరుదాకి విగ్రహాన్ని ఇప్పుడీ విజ్ఞాన శాస్త్రశక్తి తయారు చేస్తున్నారు.

స్వాతంత్ర్యంవైపు గోల్డ్ కోస్ట్ పురోగమనం

రచన - ఓఫోరి ఆటా

బ్రిటిష్ ప్రభుత్వ వలసశాఖామంత్రి ప్రకటించిన కార్యక్రమాన్నిఅనుసరించి 1957 మార్చి 6 నుంచీ ఘానా అనే కొత్తపేరుతో గోల్డుకోస్టు సంపూర్ణ స్వపరిపాలనగల స్వతంత్ర దేశంగా మారినది ఈమార్పు గోల్డుకోస్టులోని అన్నివర్గాల ప్రజలనే గాక, స్వాతంత్ర్యదినాన గోల్డుకోస్టు పురోగమనంలోని చివరి ఘట్టాన్ని ఆత్యంతాసక్తితో గమనించుతూ వచ్చిన వారందరికీకూడహర్షామోదములను కలుగజేసింది.

అయితే, అంతర్జాతీయ పటంలో ఆకస్మికంగా దృష్టికి వచ్చిన గోల్డుకోస్టు ప్రస్తుత పరిస్థితి, ప్రత్యేకంగా దాని ఉనికి ఇటీవల సంవత్సరాలలో అక్కడవచ్చిన అద్భుతసంఘటనలను ఇప్పటికిప్పుడు మాత్రమే గుర్తించినటువంటివారికి కొంత అపోహ కలిగించవచ్చును. అందుచేత గోల్డుకోస్టులో రాజ్యాంగాభివృద్ధి ఎంతటి క్రమపద్ధతిలో జరిగిందో ఇప్పటి పరిస్థితికి అది ఎవిధంగా వచ్చిందో వివరించటానికి ప్రయత్నించుతాను

దాని పేరునుబట్టి చాలమంది అనుకొనట్లుగా గోల్డుకోస్టు ఒకే ఒకవర్గానికి చెందిన ప్రాంతంకాదు దీనిలో నాలుగు ప్రత్యేకప్రాంతాలున్నాయి ఈ నాలుగుగూడ వివిధ కాలాలలో బ్రిటన్‌తో సంబంధం ఏర్పాటుచేసుకొన్నాయి-వీటన్నిటికీ విభిన్నములైన ప్రతిపత్తులున్నాయి ఈ నాలుగు ప్రాంతాలు ఏమిటంటే (1) గోల్డుకోస్టు వలస ప్రాంతం (ఈ పేరునే తరచు మొత్తం ప్రాంతానికంతటికీ కూడ చెందినట్లుగా మామూలుగా ఉపయోగించుతూంటారు) (2)అశాంతి (3) ఉత్తర ప్రాంతాలు రక్షిత రాజ్యం (4) టోగోలాండ్ ధర్మకర్తృత్వ ప్రాంతం.

ఈనాలుగు ప్రాంతాలలోను గోల్డుకోస్టువలస అషాంతి ఈరెండుకూడ వలస ప్రాంతాలు- ఉత్తర ప్రాంతాలు రక్షిత రాజ్యము, టోగోలాండ్ ధర్మకర్తృత్వ ప్రాంతము ఈనాలుగింటిలోను గోల్డుకోస్టువలసనీ గోల్డుకోస్టులో ఇంకా అవతరించలేదని నా అభిప్రాయం

గోల్డుకోస్టులో భాధ్యయందున్న వ్యక్తులకు, బయటనున్నవారి మిత్రులకు కూడ గోల్డుకోస్టు నుంచి భవిష్యత్తున్న దేశం. వీరికి స్వపరిపాలన అన్నదే ముఖ్యమైన లక్ష్యం కాదు మరింత గొప్ప లక్ష్యానికి ఇది ఒక సాధనం మాత్రమే. నూతనముగా స్వతంత్రమవుతున్న గోల్డుకోస్టు, స్వాతంత్ర్యం తనకిస్తున్న అవకాశాలను ఎట్లా ఉపయోగించుకొంటుంది అన్నదే ఇప్పుడు వారి మనసులలోనున్న ముఖ్యమైన అంశము. నూతన గోల్డుకోస్టు తన ఆంతరంగికంగానున్న విభేదాలను కొంతియితంగా వేగంగా పరిష్కరించుకొని, వికసుత్యంతో, ప్రజల అభివృద్ధికోసమై తన మీద ఉన్న బాధ్యతలను పూర్తిచేయగల స్థితిలో ఉంటుందా? ఈ విధంగా అది స్వాతంత్రంకొరకై కృషిచేస్తున్న ఇతర ప్రాంతాలకు ఉత్తేజాన్ని యిచ్చేదిగాను, గర్వకారణంగాను కూడ ఉంటుందా?

గోల్డుకోస్టు ప్రజలలో నాకు గట్టి విశ్వాసం ఉన్నది, ప్రజలు బాగా చైతన్యవంతులై తమ బాధ్యతలను గుర్తించియున్నారు. మేము మా ప్రజలకేగాక, ఇంతకంటే కొంచెం తక్కువస్థితిలోనున్న మా సోదరులపట్లకూడ మామీద ఉన్న గురుతర బాధ్యతను గుర్తించే ఉన్నాము

గోల్డుకోస్టులో ఒక్క రాజకీయ రంగంలోనేగాక మిగిలిన రంగాలలో కూడ ఇప్పుడు చెప్పుకోదగినంత అభివృద్ధి వచ్చింది ఇప్పటి ప్రభుత్వం చాలాకాలంక్రిందటే ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టింది ప్రభుత్వ ఉద్దేశ్యం బాగానే ఉన్నదిగాని, ఈ పథకం జయప్రదం కావటానికి తగినంతమంది సరియైన ఉపాధ్యాయులు లేరని విమర్శ జరిగింది ఇప్పుడు దేశమంతటాకూడ కొత్తగా ఉపాధ్యాయ శిక్షణకేంద్రాలు నెలకొల్పబడియున్నాయి మా ఆర్థికం కేవలము కోకో, కలప, ఖనిజాలు మొదలైన కొద్దివస్తువులమీదనే ఆధారపడియున్నదని, అందుచేత చాల బలహీనమైనదనికూడ విమర్శ వచ్చింది మా ఆర్థికాభివృద్ధికూడ కొంత మందకొడిగా ఉన్నదని విమర్శ వచ్చింది. అయితే ప్రస్తుతం ఓల్టానది ప్రాజెక్టు ఉన్నది అయ్యామినం, విద్యుచ్ఛక్తి బాగా ఉత్పత్తి చేయటానికి ఇది సహాయపడుతుంది

1948 తర్వాత జరిగింది చాలమందికి తెలిసినటువంటిదే వలస శాఖామంత్రి ఒక కమిషన్ను నియమించారు మా రాజ్యాంగం 'కాలానికి తగినట్లుగా' లేదని చెప్పుకోదగినంతటి ప్రమాణంలో స్వపరిపాలనకు మేము అర్హులమైయున్నామనీ ఆ కమిషన్ నివేదించింది

ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఒక రాజ్యాంగ సంఘాన్ని నియమించింది గోల్డుకోస్టు జాతీయులతోకూడిన కాన్స్టిట్యూషన్ కమిటీ ఇది. ఈకమిటీ సిఫార్సులమీదనే తయారు చేయబడిన 1950 నాటి రాజ్యాంగం గోల్డుకోస్టుకు అధిక ప్రమాణంలో అంతరంగిక స్వపరిపాలనను సమకూర్చింది. ఈనాడు గోల్డుకోస్టులో ఆఫ్రికను మంత్రులతోకూడిన ప్రభుత్వం ఉన్నది పరిపాలన ఓటింగు పద్ధతిమీద ఆఫ్రికనులచే ఎన్నుకోబడిన లెజిస్లేటివ్ అసెంబ్లీకి కార్యనిర్వాహకులు బాధ్యులై ఈప్రభుత్వం పనిచేస్తున్నది

అయితే 1951 కి ముందు గోల్డుకోస్టులో జాతీయోద్యమం రెండుగా చీలింది యునైటెడ్ గోల్డుకోస్టు కన్వెన్షన్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగానున్న డా॥ క్వామేన్క్రుమాను అనుసరించిన విభాగం కన్వెన్షన్ పీపుల్స్‌పార్టీ అనేకొత్తపార్టీని స్థాపించింది.

1951 ఎన్నికలలో గెలుపొందిన డా॥ క్వామేన్క్రుమా ప్రధానమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది ఈ నూతన పార్టీయే ఈ పార్టీయే మరిరెండు ఎన్నికలలో కూడ విజయం పొంది ప్రస్తుతం అధికారంలో ఉన్నది కన్వెన్షన్ పీపుల్స్‌పార్టీకి ప్రతిపక్షంగా నేషనల్ లిబరేషన్ మూవ్‌మెంటు దాని మిత్రులు ఉన్నారు.

గోల్డుకోస్టులోఏర్పడిన రాజకీయ పక్షాలు ఏదో ఒక సాంఘిక కార్యక్రమాన్ని అభిమానించేవారు యేర్పాటు చేసిన పక్షాలేగాని పశ్చిమ ప్రజాస్వామ్య దేశాలలోని పద్ధతుల మీద ఏర్పడే రాజకీయ పక్షాలు గోల్డుకోస్టులో ఇంకా అవతరించలేదని నా అభిప్రాయం

గోల్డుకోస్టులో బాధ్యయందున్న వ్యక్తులకు, బయటనున్నవారి మిత్రులకు కూడ గోల్డుకోస్టు నుంచి భవిష్యత్తున్న దేశం. వీరికి స్వపరిపాలన అన్నదే ముఖ్యమైన లక్ష్యం కాదు మరింత గొప్ప లక్ష్యానికి ఇది ఒక సాధనం మాత్రమే. నూతనముగా స్వతంత్రమవుతున్న గోల్డుకోస్టు, స్వాతంత్ర్యం తనకిస్తున్న అవకాశాలను ఎట్లా ఉపయోగించుకొంటుంది అన్నదే ఇప్పుడు వారి మనసులలోనున్న ముఖ్యమైన అంశము. నూతన గోల్డుకోస్టు తన ఆంతరంగికంగానున్న విభేదాలను కొంతియితంగా వేగంగా పరిష్కరించుకొని, వికసుత్యంతో, ప్రజల అభివృద్ధికోసమై తన మీద ఉన్న బాధ్యతలను పూర్తిచేయగల స్థితిలో ఉంటుందా? ఈ విధంగా అది స్వాతంత్రంకొరకై కృషిచేస్తున్న ఇతర ప్రాంతాలకు ఉత్తేజాన్ని యిచ్చేదిగాను, గర్వకారణంగాను కూడ ఉంటుందా?

గోల్డుకోస్టు ప్రజలలో నాకు గట్టి విశ్వాసం ఉన్నది, ప్రజలు బాగా చైతన్యవంతులై తమ బాధ్యతలను గుర్తించియున్నారు. మేము మా ప్రజలకేగాక, ఇంతకంటే కొంచెం తక్కువస్థితిలోనున్న మా సోదరులపట్లకూడ మామీద ఉన్న గురుతర బాధ్యతను గుర్తించే ఉన్నాము

గోల్డుకోస్టులో ఒక్క రాజకీయ రంగంలోనేగాక మిగిలిన రంగాలలో కూడ ఇప్పుడు చెప్పుకోదగినంత అభివృద్ధి వచ్చింది ఇప్పటి ప్రభుత్వం చాలాకాలంక్రిందటే ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టింది ప్రభుత్వ ఉద్దేశ్యం బాగానే ఉన్నదిగాని, ఈ పథకం జయప్రదం కావటానికి తగినంతమంది సరియైన ఉపాధ్యాయులు లేరని విమర్శ జరిగింది ఇప్పుడు దేశమంతటాకూడ కొత్తగా ఉపాధ్యాయ శిక్షణకేంద్రాలు నెలకొల్పబడియున్నాయి మా ఆర్థికం కేవలము కోకో, కలప, ఖనిజాలు మొదలైన కొద్దివస్తువులమీదనే ఆధారపడియున్నదని, అందుచేత చాల బలహీనమైనదనికూడ విమర్శ

ఇండియాలోని కళా నిలయాలు-

బరోడా చిత్రవస్తు ప్రదర్శనశాల

బరోడా చిత్ర వస్తు ప్రదర్శనశాలయాన్ని మహారాజా సాయాజీరావు 1887 లో స్థాపించాడు- 1949 లో బరోడా బొంబాయిలో లీనమైనప్పటినుంచి ఈ చిత్ర వస్తు ప్రదర్శనశాలయాన్ని బొంబాయి ప్రభుత్వ విద్యాశాఖవారు నిర్వహిస్తున్నారు- ఈ మ్యూజియమ్‌లో ప్రదర్శించే నిమిత్తం అనేక శతాబ్దాలుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలనుండి సాంస్కృతిక, శాస్త్రీయ చారిత్రక గల రకరకాల వస్తువులనేకం సేకరించబడుతున్నాయి- ఈ ప్రదర్శనశాలలోనే 1914 లో చిత్ర ప్రదర్శనశాల ఒకటి నిర్మించబడింది- 1921 నుంచి దీనిలో సాధారణ ప్రేక్షకులకేగాక ప్రవేశం కల్పించబడింది- ఈ చిత్ర ప్రదర్శనశాల అనియాశాలల్లో సర్వోత్కృష్టమైనదనీ గణింపబడుతుంది- ఇతర చిత్రాలలో పాటు యూరోపియ తైలవర్ణ చిత్రాలు కూడా అనేకం ఇక్కడ ప్రదర్శించబడుతున్నాయి. రూబెన్స్, టిటియాన్, వాన్‌డైక్, మిలెట్, రేనాల్డ్సు, పాలమన్ వంటి సాటిలేని మేటి కళాకారులు వ్రాసిన చిత్రపటములు ప్రేక్షకులకు యిక్కడ కనులవిందు గొలుపుతాయి- విద్యార్థులు పండితులు వారి కృషులను స్వయంగా అవలోకించి వారి విశిష్ట లక్షణాలను ప్రత్యేక రీతులను అవగాహన చేసుకోవడానికి ఈ ప్రదర్శనశాల ద్వారా అమూల్యమైన అవకాశం కల్పించబడింది-

చిత్ర వస్తు ప్రదర్శనశాలయనునది విజ్ఞానం, మానవ జాతి శాస్త్ర విభాగం, కళలు, చారిత్రక విభాగంలోని స్థూలంగా రెండు భాగాల క్రింద విభజించడమైంది- ప్రతిభాగంలోను అయా శాఖలకు సంబంధించిన విలక్షణ వస్తువులేకం ఉన్నాయి- భారతీయ పారిశ్రామిక కళా విభాగంలో, భారతీయ కళ, సంస్కృతి, నాగరికతలకు సంబంధించిన వస్తువులు ప్రదర్శించబడి ఉన్నాయి- ఇందులో సుందరతరమైన అనేక సూక్ష్మవర్ణ చిత్రాలు, వస్త్రాలు ఉన్నాయి- రాజస్థాని వర్ణ చిత్రాలు (జమలాకిశాన్‌గడ్ కు చెందినవి) కొన్నిబరోడా వర్ణచిత్రాలు ఈ సకలవనంలో ముఖ్యంగా పేర్కొనదగినవి-

అతి పురాతన కాలపు శిల్పాలు

పారిశ్రామిక వస్తు మందిరంలోనూ, పురా వస్తు విభాగంలోనూ, ప్రాచీన సేమియన్, సుప్త తమతర యుగాలకు చెందిన అతిపైన రకరకాల వస్తువులనేకం ఉన్నాయి- 1951 లో అజంటాపర్వత దొరికినదైన కాండ్య వస్తు సముదాయం (క్రీ॥ 11 వ శతాబ్దాలకు పూర్వకాలంనాటిది) ముఖ్యంగా గమనార్హమైనవి- డాక్టర్ శంకాలియా సుజరాత్‌నుండి సేకరించి తెచ్చిన కొన్ని వస్తువులు పారిశ్రామిక పరిశ్రమలకు సంబంధించినవి-

ఇక చిత్రవస్తుప్రదర్శనశాలయంలో బరోడా మందిరంలోని ఒక మందిరం ఉంది-ఇందులో బరోడా రాజ్యపు సాయాములో విగ్రహాలు స్థానికులు, సుజరాతీ కళకు నిదర్శనమైనవి- కళా ఖండాలనేకం నిక్షిప్తమైఉన్నాయి- బ్రాన్జినయామ్, ఇలయాలుమండి సేకరించినవస్తువులు 'బృహత్తర భారత' మందిరం అని మందిరంలో ప్రదర్శించబడి ఉన్నాయి- బర్మానుండి తెచ్చిన ఒక దేవాలయపు ప్రవేశం ఇండాలో ఒక ప్రత్యేకాకర్షణ- ఇస్లామిక్ మందిరములో ఇస్లామిక్ నాగరికతను ప్రతిబింబించే వస్తువులనేకం- వస్త్రాలు, కాంస్యవస్తువులు, మృణ్మయ పాత్రలు చిత్రపటములు మొదలైనవి ఉన్నాయి- పోతే ఈ మ్యూజియములోని ఆకర్షణీయ భాగములోనియా గాలరీ ఇండియాలోని యిట్టి గాలరీలన్నింటిలోను సర్వవిధాలా ఉత్కృష్టమైనదని చెప్పక తీరదు- ఇందులో ఫొయామ్‌నుండి సేకరించిన ప్రాచీన

వచ్చింది మా ఆర్థికాభివృద్ధికూడ కొంత మందకొడిగా ఉన్నదని విమర్శ వచ్చింది. అయితే ప్రస్తుతం ఓల్టానది ప్రాజెక్టు ఉన్నది అయ్యామినం, విద్యుచ్ఛక్తి బాగా ఉత్పత్తి చేయటానికి ఇది సహాయపడుతుంది

విద్యుదుత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 9

1953 నవంబరులో 7.6 విద్యుదుత్పత్తి సంవత్సరం 82 కోట్ల 86 లక్షల కిలోవాట్ గంటల విద్యుత్తు ఉత్పత్తి చేశాయి. ఇందులో 86 కోట్ల 61 లక్షల కిలోవాట్‌గంటల విద్యుత్తు వాడకం జార్లకు విక్రయం చేయబడింది. 1956 అక్టోబరులో 82 కోట్ల 25 లక్షల కిలోవాట్‌గంటలవిద్యుత్తు ఉత్పత్తి చేయబడింది- 1956 నవంబరులో 3 కొత్త కొయ్య గోలు సంస్థలు ఏర్పాటుచేయబడ్డాయి.

రిస్టు వాచ్

రు. 8/- మాత్రమే.



15 జాయింట్స్ గల స్విస్ కంపెనీ రిస్టువాచ్ 5 సం॥ గ్యారంటీ ధియిస్‌తో నామ

స్టాండర్డ్ — జనప్రియమైన బ్యాటరీ!
స్టాండర్డ్ బ్యాటరీస్ లిమిటెడ్, బొంబాయి

నవీన రకముల అందమైన చీరలు
ఫైషన్స్
పార్కులేన్ (ఫోన్: 6258) సికింద్రాబాద్
FASHIONS PARK LANE SEC'BAD PHONE: 6258



12-3-57 (మంగళవారము) నుండి 14-3-57 (గురువారము) వరకు
సా॥ 2-30 గం॥ లకు తక్కువ రేట్లతో ప్రత్యేక మ్యాటినీలు.
"మిస్సమ్మ"
[తెలుగు]
తా॥ సావిత్రి- నాగేశ్వరరావు- రేలంగి.
అశోక్ హైద్రాబాద్.
Trupix

డాక్టర్ భగవంతానికి వీడ్కోలు పత్రం

న్యాయకళాశాల అధ్యాపకులు విద్యార్థులచే సమర్పణ

హైదరాబాద్, మార్చి 9

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్- భగవంతం పదవీ విరమణ చేస్తున్న సందర్భంలో లా కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని జరిపి వారిపట్ల తమకుగల శ్రేయోదరాభిమానముల చిహ్నాగా కొండి పేజీకను సమర్పించారు.

ముద్రాను విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అలెగ్జాండ్రోవిచ్ ఎక్స్ పేరవన్ లెక్చర్స్‌కు డాక్టర్ భగవంతం భగవంతం ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తి

73 లక్షల టన్నులకు పెంచడానికి ప్రయత్నం

హైదరాబాద్, మార్చి 9

ఆంధ్రప్రదేశ్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తి 57 లక్షల టన్నులు 1960-61 ఆఖరువరకు ఈ ఉత్పత్తిని 73 లక్షల టన్నులకు పెంచాలని అనగా 28 శాతము ప్రయత్నం చేయబడుతున్నది.

భూముల సానుకూలపరచుట, అభివృద్ధికి కాలాస్కీములు చేయబడ్డాయి. ఎన్. ఇ. ఎస్- కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకులందు గ్రామీణ పరపతి మార్కెటింగ్ పొదుపుల్లు హెచ్చింపబడుతున్నవి.

భారీ విద్యుద్యంత్రి పరికరాల ప్రాజెక్టు

సిబ్బందికి బ్రిటనులో శిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 9

భారీ విద్యుద్యంత్రి పరికరాల ప్రాజెక్టు నిర్వహణలో ఇటీవలముఖ్యమైన ఒక ప్రాథమిక పర్యటనకొనబడుతుంది. ఈ ప్రాజెక్టులో పని చేయడానికి నిర్ణయించబడిన మొత్తం 27 మంది అభ్యర్థులను ప్రత్యేక సాంకేతిక శిక్షణ పొందే నిమిత్తం బ్రిటను పంపుతున్నారు.

వచ్చే ఏప్రిల్ మధ్య కాలంలో వీరు బ్రిటనుకు బయలుదేరుతారు. కాలైమధ్యభాగంలో మరో పది మంది అభ్యర్థుల బట్టుకూడ బ్రిటను బయలు దేరుతుంది.

రాష్ట్రంలో జిల్లా బోర్డు ఎన్నికలు

ఈమాసం వేసవిలో

హైదరాబాద్, మార్చి 9

ఈ మాసం వేసవి కాలమందు ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాబోర్డు ఎన్నికలు జరుగుతాయి. గత 8 సంవత్సరాలుగా జిల్లాబోర్డు ఎన్నికలు జరుగడం ఇదే ప్రథమం.

ఈ సందర్భంగా హైదరాబాదు జిల్లాబోర్డుల చట్టాన్ని సవరించేందుకు రాష్ట్రప్రభుత్వం యీమాసం అసెంబ్లీ సెషన్‌లో ఒక బిల్లును తేవడానికి నిశ్చయించింది. దీనిద్వారా ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల్లోని ఓటర్లకు ఒకరకమైన అర్హతలు కల్పించబడుతవి.

హిందీ తరగతులు

హైదరాబాదు, మార్చి 9

హైదరాబాదు హిందీ ప్రచార సభ కార్యదర్శి శ్రీ వేమూరి అంజనేయశర్మగారిలా వ్రాస్తున్నారు.

1957 ఆగస్టు మాసములో జరుగబోవు దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి పరీక్షలకు, ప్రాథమిక నుండి విశారదవరకు శిక్షణ ఇచ్చుటకుగాను హైదరాబాదు హిందీ ప్రచారసంఘ కార్యాలయములో హిందీతరగతులు ఏర్పాటు చేయబడినవి.

చిక్కడపల్లిలో స్త్రీలకు, పురుషులకు వేరువేరుగా తరగతులు ఏర్పాటుచేయబడినవి. దరఖాస్తు "కార్యదర్శి" హైదరాబాదు హిందీ ప్రచార సంఘం 327 రెసిడెన్సీరోడ్, హైదరాబాదు అనే చిరునామాకు పంపవలయును.

శిక్షానంతర సంస్కరణ గృహాలు

ఆరు రాష్ట్రాల్లో 12 గృహాలు 31 శరణాలయాలు

న్యూఢిల్లీ, మార్చి 9

రాష్ట్రప్రభుత్వాల సహకారంతో కేంద్రసాంఘిక సంక్షేమసంస్థ నిర్వహిస్తున్న నైతిక, సామాజిక పారిశుద్ధ్య కార్యక్రమాల క్రింద ఆరు రాష్ట్రాలలో 12 శిక్షానంతర సంస్కరణ గృహాలూ, 31 జిల్లా శరణాలయాలూ నెలకొల్పబడ్డాయి.

వాటి వివరాలు క్రింద పొందుపరచబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 3 శిక్షానంతర సంస్కరణ గృహాలు, 10 శరణాలయాలు, మద్రాసు 2 శిక్షానంతర సంస్కరణగృహాలు 7 శరణాలయాలు, కేరళ 2 శిక్షానంతర సంస్కరణ గృహాలు 4 శరణాలయాలు, మధ్యభారతదేశ 1 శిక్షానంతర సంస్కరణ గృహము 2 శరణాలయాలు, అస్సాం 3 శిక్షానంతర సంస్కరణ గృహాలు 8 శరణాలయాలు, రాజస్థాన్ 1 శిక్షానంతర సంస్కరణ గృహం.

పంజాబు రాష్ట్రంలో త్వరలోనే 3 శిక్షానంతర సంస్కరణ గృహాలూ, 2 శరణాలయాలూ నెలకొల్పబడతాయి.

ఈ సంస్థలను నిర్వహించేందుకుగాను కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ 40మంది అభ్యర్థులకు తర్ఫీదుఇస్తోంది. వీరిలో 21 మంది అభ్యర్థులు ఢిల్లీ సాంఘిక కార్యక్రమపాఠశాలల్లోశిక్షానంతర సంస్కరణ గృహాధ్యక్షులుగా పనిచేసి, మిగిలిన 19 మంది అభ్యర్థులు మద్రాసు సాంఘిక కార్యక్రమ పాఠశాలలో సాంఘిక, నైతిక, పారిశుద్ధ్య కృషిలోనూ శిక్షణ పొందుతున్నారు. వచ్చే ఏప్రిల్ మధ్య కాలానికల్లా వీరు తమ శిక్షణ పూర్తి చేసుకుంటారు.

తృతీయ జాతీయ కర్షక మహాసభ

కొత్తఢిల్లీ, మార్చి 9

తృతీయ కర్షక మహాసభ, న్యూఢిల్లీలో మార్చి 20 నుండి, 25 వరకు జరుపబడును. దీనితో పాటు భారతీయ గ్రామీణమహిళా సంఘం; భారత యువకర్షక సమాఖ్యల ద్వితీయ సమావేశములు కూడా జరుపబడును. మన దేశంలో వ్యవసాయశాస్త్రంలో గావింపబడిన పరిశోధనలు, ఆధునిక విధానాలు గ్రామీణ కరిశ్రమల విషయంలో జరిగినపాత్రిక మార్పులు, తద్వారా సంబంధించిన "వ్యవసాయ గ్రామీణ పరిశ్రమలు" ప్రదర్శనముకూడా జరుగును ఈమహాసభ, ప్రదర్శనము కూడా న్యూఢిల్లీలోని మాధూగా రోడ్డుమీద గల ప్రఖ్యాతి చెందిన ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరుపబడును

మార్చి 20 బుధవారం ఉ॥ 9 గంటలనుండి 1 గంటవరకు. సా॥ 3 గంటలనుండి 6 గంటలవరకు 1 "పరిశోధన" పైస్టాండింగ కమిటీయోక్క సమావేశము.

మార్చి 21, గురువారము ఉ॥ 9 గంటలనుండి 1 గంటవరకు సా॥ 3 గంటలనుండి 6 గంటలవరకు 2 చెరకు ప్రతి జనపనార మొదలగు వారలు. పుగాకు, కొబ్బరి తదితర ఫలవృక్షములు ధాన్యములు పప్పుధాన్యములు నూనెగింజలు తోటపైరులు సహకార వాణిజ్యములు పాలు పాలపదార్థములు మరియు పశుపోషణలకు సంబంధించిన కమ్యూనిటీ కమిటీల సమావేశములు.

మార్చి 22 శుక్రవారం ఉ॥ 9 గంటలనుండి 1 గంటవరకు. సా॥ 3 గంటలనుండి 6 గంటలవరకు "వ్యవసాయాభివృద్ధి కమ్యూనిటీ డెవలెప్‌మెంటులలో వ్యవసాయ కూలుల యూనియన్లకు గల పాత్ర" అను విషయముపై చర్చ (గోష్ఠి).

మార్చి 23 శనివారం ఉ॥ 9 గంటలనుండి 1 గంటవరకు భారతీయ గ్రామీణ మహిళాసంఘము యొక్క ద్వితీయ వార్షిక సమావేశము.

సా॥ 3 గంటలనుండి 6 గంటల వరకు భారత యువకర్షక సమాజ్ వారి ద్వితీయ వార్షిక సమావేశము.

మార్చి 24 ఆదివారం ఉ॥ 9 గంటలనుండి 1 గంటవరకు. సా॥ 3 గంటలనుండి 6గంటల వరకు- ఆల్ ఇండియా ఫార్మర్స్ కౌన్సిల్ సమావేశము.

తృతీయజాతీయ కర్షక మహాసభ- మార్చి 25, సోమవారం ఉ॥ 9 గంటలనుండి 1 గంటవరకు ఫార్మర్స్ ఫోరమ్, ఇండియా వారి కమిటీల సమావేశము-

బొంబాయి శాసన సభ

ప్రతిపక్ష అభ్యర్థుల విజయం

బొంబాయి, మార్చి 9

బొంబాయి శాసనసభకు పూనా జిల్లాలోని భోరా అంబాగామ్ నియోజకవర్గాలనుండి సంయుక్త మహారాష్ట్ర సమితి అభ్యర్థులు అరువేల ఓట్ల మెజారిటీతో నెగ్గారు. వీరి పేర్లు కె. పి. మోలీ (భోర్) జి. బి. ఖోలాజ్ (అంబాగామ్) ఈ స్థానాలనుండి పోటీచేసిన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్- మోహిత్, ఎ-జి- అనాటే ఓడిపోయినారు

మెహసానా జిల్లా కాడినియోజకవర్గంనుండి బొంబాయి శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో అభ్యర్థి పటేల్ ఛోటాలాల్ మంగళ్‌లాల్ ఎన్నికయినారు. ఇతను కాంగ్రెస్ అభ్యర్థి దాభి అర్జున్‌జీవర్ పాటిని ఓడించారు

కేంద్ర భారతీయ ఔషధ వ్యవస్థ

భారతీయవ్యవసాయ పరిశోధన మండలి నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి

దేశంలో ఓషధులు, మూలికల ఉత్పత్తినీ, సద్వినియోగాన్ని ప్రోత్సహించే నిమిత్తం కేంద్ర భారతీయ ఓషధ వ్యవస్థ శాఖ జాతిని ఏర్పాటు చేయాలని భారతీయ వ్యవసాయపరిశోధనా మండలి శాఖాపరమ ఓషధ సంఘం వారు సంకల్పించారు. ఇక్కడ జరిగిన ఓషధసంఘ సమావేశంలో ఈ తీర్మానం ఆమోదం చేయబడింది. కల్నల్ ఆర్-ఎన్ ఛోప్రా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. కేంద్ర భారతీయ ఓషధవ్యవస్థ నిర్వహించవలసిన విధులు, కర్తవ్యం విషయమై కూడా సమావేశంలో సవివరంగా చర్చ జరిగింది.

కాశ్మీర్, జెహూదూన్, పశ్చిమ బెంగాల్‌లలో ఓషధం పెంచడానికి సంబంధించిన పరిశోధనా పథకాలపై వార్షిక నివేదికలు, సాంకేతిక కార్యక్రమం, మొదలైనవాటి విషయమై కూడా సమగ్రంగా చర్చ జరిపింది.

ఆంధ్రలో స్త్రీ జనాభాధిక్యం

రెండవ ప్రణాళికా కాలంలో మరికొన్ని సర్వేను గృహాలు

హైదరాబాద్, మార్చి 9

ఆంధ్ర ప్రదేశ్‌లో మహిళా సంక్షేమానికి ప్రభుత్వం విస్తృత కార్యక్రమాన్ని ఒకటి రూపొందించనది. ఆంధ్ర తెలంగాణములలో గల కోటి యాభయిలక్షల స్త్రీలలో పది లక్షల మంది మాత్రమే అక్షరాస్యులుగా లెక్కకట్టబడినారు. ఇందు దాదాపు సగభాగం తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాలు హైదరాబాదు నగరంలో కలదు.

ఆదివాసులు, వినాదులు, సుగాలీలు, ఇతర వెనుకబడిన వర్గాల పురోభివృద్ధి సంక్షేమానికి స్త్రీ జనాభ్యుదయ శాఖ పూనుకొనడమే కాక విస్తరించింది, భర్తలచే వదలివేసిన స్త్రీలు మున్నగువారి ఉపాధికి సహాయం చేస్తున్నది. సాధారణ విద్య వివిధ వృత్తులు తూర్పు గోదావరి జిల్లా శ్రీకాకుళంలోని సర్వీస్ హోంలో నేర్పబడుతున్నాయి. మూడు సంవత్సరాలపాటు శిక్షణ ఇవ్వబడి నెలకు రు. 35 స్టైపెండు ఇవ్వబడుతుంది.

ఈ శాఖ యొక్క కేంద్రాలు 36 ఉన్నాయి. ఇవికాక మహిళా శిశుక్షేమ్రాలు రాయలసీమలోనుకొన్ని తెలంగాణ ప్రాంతాలలోనుకలవు-

రెండవ ప్రణాళికా కాలంలో ఈ శాఖ మూడు సర్వీస్ హోమ్‌ల తెరవ తలపెట్టినది- ఒకొక్కదానిలో 150 మంది స్త్రీలు 60 మంది పిల్లల శిక్షణకు అవకాశముంటుంది-

లేఖినాళి

విద్యుచ్ఛక్తి సరఫరా

ఆర్యా!

నిజామాబాద్ జిల్లా కామారెడ్డి తాలూకా యందలి పిట్లము గ్రామమునందు డాంబురోడ్డు, మొరము రోడ్డు మెయిన్ రోడ్డులుయుండి యిరువైపుల సిమెంటు మరికి కాలువలచే అలంకరింపబడెను- కాని ఒక విద్యుచ్ఛక్తి సరఫరా లేకపోవుట గ్రామమునందలి పెద్ద పెద్ద బిల్డింగులు మరియు రోడ్డుల మొదలగువాటి శృంగారమునకు భంగము వాటిల్లు చున్నది- కనుక పిట్లము గ్రామమునకు విద్యుచ్ఛక్తి సరఫరాకై విద్యుచ్ఛక్తి సరఫరా మంత్రి శ్రీ కె-వి వర్సింగరావుగారితో చేయబడెను- 3-3-1957 నాడు కాలూకా ఎల్లారెడ్డి గ్రామములో జరిగిన బహిరంగసభలో మళ్లీ ఒక దరఖాస్తు స్త్రీయుతులు వారికి యివ్వగా పిట్లము గ్రామ ప్రజల అదృష్టము ఫలించిన దనుటకు సందేహములేదని ఒక శుభవార్త వినవచ్చెను అదేమనగా! అట్టి బ్రహ్మాండమైన మహాసభ యాతట పిట్లము గ్రామమునకునిజాం సాగర్ హైడో) ఎలక్ట్రిక్ స్టేషన్ నుండి విద్యుచ్ఛక్తి సరఫరా చేయగలనని అభయమిచ్చినందులకు ధన్యులమైతిమి- పిట్లము గ్రామము అశాంగో పాలు ఈ ధన్యాభివందనములు అర్పించుచున్నారు- అయ్యా! అయినంత త్వరలో గట్టిదనితో కార్యక్రమమునా! యాత్రి సామాగ్రులను స్థాపించి బిగించవలెనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా చేయుచలరని ప్రార్థన-

ఇట్లు

పడిగెల వెంకన్నగారి నారాయణ

పిట్లము గ్రామం నిజామాబాద్ జిల్లా-

గత వేసవి సెలవులజేతం

ఆర్యా!

వరంగల్ జిల్లా బుర్చన్నపేట అంధ్ర విద్యాభివర్ధనీ ఉన్నత పాఠశాలలో క్రిందటి సంవత్సరము (1955 56) పాఠశాల ప్రారంభ దినమునుండి మూసివేయువరకు (11-6 55 నుండి 25 4 56 వరకు) పని చేసిన అధ్యాయులకు జీతంగి సెలవుల జీతములు ఇవ్వబడలేదు ఇందు నిమిత్తమై గత ఎనిమిది మాసములనుండి విద్యాశాఖాధికారులకు, గౌరవనీయులైన విద్యామంత్రుల వారికి విన్నపములు పంపుకొనినను ఫలితములేకపోయినది- పాఠశాలలు మరల జేసంగి సెలవలనుమూసుటకు సమయము వచ్చినది. క్రిందటి సంవత్సరపు జీతములు లేకుండుట ఉపాధ్యాయుల దురదృష్టము-

కావున ప్రభుత్వమువారు తగిన శ్రద్ధగైకొని వెంటనే బకాయిపడిన జీతముల ఇప్పించగలందులకు ప్రార్థించుచున్నాను

ఇట్లు

ఒక ఉపాధ్యాయుడు

రష్యా చే అణు ఆయుధ పాటవ పరీక్ష

వాషింగ్టన్, మార్చి 10

సోవియట్ యూనియన్ నిన్న మరో అణు ఆయుధ పాటవ పరీక్షను చేసినదని యు-ఎస్- అణుశక్తి కమిషన్ వెల్లడించినది.

యు. ఎస్- అణుశక్తి కమీషన్ అధ్యక్షులు స్ట్రాస్ చేసిన వెల్లడిలో రష్యా అణు లేక హైడ్రోజన్ బాంబును పేల్చి చూచినది స్పష్టం చేయబడలేదు-

నేటిరాత్రి నేటిరాత్రి
సి. యస్. మెహ్రా "ఖైదీ"
వార్తి కానుక

తా॥ పద్మిని, నురేశ్, ఆగ, లీల, రాగిణి, జానివాకర్, రాజకుమార్, టన్ టన్.
రాయల్ & క్రిష్ణ చిత్ర
హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.
(Trupix) శ్రీ సినీ కాల్పొరేషన్ రిలీజ్.

"బసంత్ బహార్" మన దేశపు పరిజ్ఞానము ప్రీతిని అందచేయు రాయబారి చిత్రముగా ఇతర దేశములకు పంపవచ్చు నగరములో నడుస్తున్న ఈ చిత్రమును వేలాది ప్రేక్షకులు చూచియున్నారు. మీరుకూడా నేడే తప్పక చూడండి.
విద్యార్థులు, రచయితలు, డాక్టర్లు ప్లీడర్లు, పతికలు, రాజకీయవేత్తలచే అమోఘముగా పొగడబడుచున్నది.
ఆర్. చంద్రా వారి
"బసంత్ బహార్"
తా॥ నిమ్మి, భారత్‌భూషణ్, లీలాచట్నీస్, చంద్రశేఖర్, ఓంప్రకాశ్.
దర్శకత్వం: రాజానవాతె.
సంగీతం: శంకర్ జైకిషన్.
దిల్ షాద్
హైద్రాబాద్.
నేడు ప్రత్యేక మ్యాటిని సా॥ 3-30 గం.
(Cima) కీర్ పిక్చర్స్ అండ్ రోహిణి

నేటిరాత్రి నేటిరాత్రి
జ్యూపిటర్ వారి
"సంతోషం"
(తెలుగు)

తా॥ అంజలి- జమున- రాజసులోచన- జగ్గయ్య- యస్.టి. రామారావు- రేలంగి-
సాగర్ హైద్రాబాద్.
నేడు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.
(Trupix) రాజశ్రీ పిక్చర్ రిలీజ్.

ప్రఖ్యాతిచెందిన మొగలాయి రాజ్యయుగపు న్యాయము, ప్రేమికుల హృదయములలో నరికూడు చిత్రము.
నేటిరాత్రి
సుశీల్ పిక్చర్స్ సమర్పించు
"మేరా సలామ్"

తా॥ బినారాయ్, భారత్‌భూషణ్, వీణ, కె. ఎస్. సింగ్, కన్హ, గోప్, దుర్గాఖోటె.
జమ్ ఉద్ మినర్వా
హైద్రాబాదు. సికింద్రాబాదు
నేడు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.
(Trupix) (ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

ఏడు లోకసభ స్థానాలు

కాంగ్రెస్ కైవసం

కొత్తఢిల్లీ, మార్చి 10

నిన్న వెల్లడిఅయిన లోకసభ ఏడు ఫలితాలు కాంగ్రెసు అభ్యర్థుల గెలుపునే సూచిస్తున్నాయి. గెలవిన అభ్యర్థులలో సర్దార్ బల్దేవ్ సింగ్ ఓటరు పేరు కంజాబ్‌లోనిసుప్పార్ పూర్ నియోజక వర్గంనుండి ఎన్నికయినారు- ఎర్నాకులమ్ (కేరళ) నుండి ఎ- ఎమ్- థామస్, సేలం (మద్రాస్) నుండి ఎస్- వి- రాజు స్వామి ప్రజాసంఘంనుండి యు- పి- కాంగ్రెసు కనుచి అభ్యర్థులు మనిశ్వర్‌దత్ ఉపాధ్యాయ (యు. పి నుండి ఇది తొలివిజయం) ఎన్నికయినారు. దోహాద్ నియోజకవర్గం నుండి దిన్‌బాద్ జిల్లాభాయ్ కోయా భాయ్ పెరంబూర్ మరియు నీలగిరి నియోజక వర్గాల నుండి ఎమ్- బళేసంతి, సి- ఎస్- కంజన్ ఎన్నికయినారు-

ఇజ్రాయిల్ సైన్యాల ఉపసంహరణ

జనరల్ అసెంబ్లీకి సమితి ప్రధాన కార్యదర్శి నివేదిక

న్యూయార్క్, మార్చి 9

సమితి ప్రధానకార్యదర్శి హామర్ షెల్డు సమితి జనరల్ అసెంబ్లీకి అందచేసిన రిపోర్టులో ఫిబ్రవరి 2వ తేదీనాటి తీర్మానాన్ని అనుసరించి ఇజ్రాయిల్ తమ పై వు భాగంనుండి తన సైన్యాల ఉపసంహరించినదని పేర్కొన్నాడు.

ఇందు ఇజ్రాయిల్ వారి ఉపసంహరణ తర్వాత ఆ ప్రాంతములో శాంతిభద్రతలు కరిపోయినవై విదర్శలు తీసుకొన బడినవో వివరించారు. ఈ ప్రాంతమందు కాంతి శీఘ్రముగ ఇతర బాధిత ప్రజలకు సేవ చేయడానికి స్వాలస్టయిన్‌లోని అరబ్ శాంతిశీల సంస్థలు అంగీకరించాయి.

నేటి రాత్రి 5 వవారము నేటి రాత్రి

విక్రమ్ ప్రొడక్షన్స్ వారి

భక్త మార్కండేయ (తెలుగు)

తా॥ నాగయ్య, పుష్పవల్లి, రఘురామయ్య, కాలపరస్వతి.

ప్యారమౌంట్ సికింద్రాబాద్.

నేడు 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

(Cima) నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

కె రామ్ ప్రొడక్షన్స్ వారి

టౌన్‌బస్ (తెలుగు)

తా. అంజలీదేవి, ముత్తులక్ష్మి. ఎమ్. ఎన్. రాజం.

సంగీతము, ఘంటసాల.

రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.

నేడు ప్రత్యేక మ్యాటినీ సా॥ 2-30 గం.

(Trupix) సుందర్ పిక్చర్ సర్క్యూట్ రిలీజ్.

2 వవారము నేటిరాత్రి

మహత్తర వినోద చిత్రము

అంబికా పిక్చర్స్

"రంగీన్‌రాతే"

తా॥ గీతాబాలి, షమ్మీకపూర్, మాలాసిన్హా, చాంద్ ఉస్మాని.

లిబర్టీ టాకీస్ హైద్రాబాద్

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥

Cima రషీద్ మెహత అండ్ కో. విడుదల.

ఓటింగ్ ప్రశాంతంగా జరిగేలా తోడ్పడండి

ప్రజలకు సికింద్రాబాద్ రిటర్నింగ్ ఆఫీసర్ విజ్ఞప్తి

సికింద్రాబాద్, మార్చి 10

ఎన్నికలు శాంతియుతంగా ఎట్టి గలభాలు లేకుండా జరిపేందుకు అధికారులతో ఓటర్లు సహకరించాలని రిటర్నింగ్ ఆఫీసర్ మరియు సికింద్రాబాదు మునిసిపల్ కమీషనర్ అగు ధర్మరాజ్ మూధూర్ ఒక అపీల్ చేశారు.

గత మునిసిపల్ ఎన్నికలలో సికింద్రాబాద్ పౌరులు అధికారులతో సహకరించి ఎన్నికలు శాంతియుతముగా జరిగేందుకు తోడ్పడినారని ఇప్పుడుకూడా అదేవిధంగా తోడ్పడగలరన్న తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

లోకసభకు ఒకఅభ్యర్థిని రాష్ట్ర శాసనసభకు ఇద్దరు అభ్యర్థులను ఎన్నుకొనుటకు సికింద్రాబాదు పట్టణం మరియు కంటోన్మెంటు వర్గాలకేవు పోలింగులో పాల్గొనవలసి ఉన్నది- ఈ రెండు స్థానాలకు కాంగ్రెసు పోటీచేస్తున్నది- సికింద్రాబాద్ నగరం నుండి కె. ఎస్. రాధాయణ (కాంగ్రెస్) కంటోన్మెంటు వ్రాంతం నుండి వి- వి. గురుమూర్తి (కాంగ్రెసు) పోటీ చేస్తున్నారు. పి- ఎస్- పి- కూడా సికింద్రాబాద్ నుండి కె- వెంకటేశ్వర్లు కంటోన్మెంటు నుండి పి. జగన్నాథమ్‌ను నిలిపినది. సికింద్రాబాద్ నగరం నుండి స్వతంత్ర అభ్యర్థిగా వల్లి కార్జునరావు పోటీ చేస్తున్నారు-

పార్లమెంటు నియోజక వర్గం నుండి అహమద్ మొహియొద్దిన్ (కాం) ఎస్- బి- గిరి (పి ఎస్ పి.) పోటీ చేస్తున్నారు. కంటోన్మెంటు ప్రాంతంలో అసెంబ్లీ స్థానానికు కాంగ్రెస్ మరియు పి. ఎస్. పి- అభ్యర్థుల మధ్య ముఖాముఖి పోటీ జరుగుచున్నది-

సికింద్రాబాద్ పట్టణములో మొత్తం ఓటరు 54409 ఇందు పురుషులు 28491, స్త్రీలు 25918, కంటోన్మెంటు ప్రాంత ఓటర్ల సంఖ్య 53204 ఇందు 27432 పురుషులు 25532 స్త్రీలు- సికింద్రాబాద్‌లో 57, కంటోన్మెంటు ప్రాంతంలో 60 పోలింగు బూత్‌లు ఏర్పాటు చేయబడినవి- స్త్రీలకొరకు ప్రత్యేకపోలింగ్ బూత్‌లు లేవు కాని వారికు వేరే క్యూలు ఏర్పాటు చేయబడగలవు- సికింద్రాబాద్ నగరపు ఓట్లలెక్కింపు 12వ తేదీ ఉదయం 11 నుండి, కంటోన్మెంటు 13వ తేదీ ఉదయం 11 నుండి ప్రారంభం కాగలదు.

బొంబాయి, బెంగాల్ లలో మరికొన్ని ఫలితాలు

బొంబాయి, మార్చి 10

షేక్ అహమద్ మియాఖాన్ బిన్నియా (నకాసరమల్) బొంబాయి శాసనసభ కజమాల్‌పూర్ నియోజకవర్గంనుండి ఎన్నికయినారు. కాంగ్రెస్ అభ్యర్థి ఓటమిచెందాడు. వివరాలు ఇవి:- షేక్ అహ్మద్ మియా ఖాన్ బిన్నియా (జనకాసరమల్) 16303, చిత్పకరమ్ రత్నాకర్ [కాంగ్రెసు] 17041.

బులేగాం నియోజకవర్గం నుండి బొంబాయి అసెంబ్లీకి సంయుక్తమహారాష్ట్ర సమితి అభ్యర్థి ఎన్నికైనారు. వివరాలు ఇవి:- బారూన్ అహ్మద్ అన్సారీ [స.మ.స.] 22022, మహమ్మద్ కబీర్ ఎ. సత్తార్ [కాంగ్రెస్] 19557, భర్మరాజ్ దేస్లా [స్వ] 3431 మంది అభ్యర్థి డిపాజిట్ కోల్పోయినారు.

యోలా అసెంబ్లీ నియోజకవర్గం నుండి సంయుక్త మహారాష్ట్ర సమితి అభ్యర్థి ఎన్నికైనారు. డా॥ డాగూ శంకర్ కదాడే [స-మ-స-] 14643 త్రిమతి కదాపతిబాయిసింధ్ (కాం) 10743, మాధవ్ హరిదండ్ పద్గేకర్ [స్వ] 6834.

పశ్చిమ బెంగాల్

పశ్చిమబెంగాల్ అసెంబ్లీకి కెటుగ్రామ్ నియోజకవర్గంనుండి అబ్దుల్ సత్తార్ [కాంగ్రెసు] ఎన్నికైనారు. ఈ నియోజకవర్గపు రిజర్వ్ స్థానం నూడా కాంగ్రెసుకే దక్కింది. వివరాలు ఇలా ఉన్నాయి:- అబ్దుల్ సత్తార్ [కాం] 31845, జ్యోతిష్ సిన్హా [కమ్యూ] 13350, శాశాబాద బెనర్జీ (హిందూ మహాసభ) 10756, కపేద బెనర్జీ [స్వ] 3164 రిజర్వ్ స్థానం: శంకర్ జాన్ (కాం) 35655 రాధాశ్యామ్ సాహా (కమ్యూ) 15455, నాగేంద్రనాథ్ మజూర్ (హిందూ) 6502.

ప్రతిఒక్కరూ ఓటు చేయాలి

నరేంద్రజీ విజ్ఞప్తి

హైద్రాబాదు, మార్చి 10

ఓటుహక్కుగల ప్రతి ఒక్కరూ ఓటుచేయాలని ఓటు చేయకుండా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థ అభివృద్ధికి దోహదకారి కాజాలదని పండితనరేంద్రజీ నగర కాంగ్రెస్ ఎలక్షన్ కమిటి చైర్మెన్ నేడు ఒక విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని గౌరవ ప్రదంగా సంస్థ సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించినందుకు అభినందనలు తెలియచేశారు. పోలింగ్ రోజున పోటీచేస్తున్న అభ్యర్థులు నగరంలో శాంతిభద్రతలు పరిరక్షించ బడేలా చూడాలని కోరారు.

నగరప్రజలు అధికసంఖ్యలో పోలింగునందు పాల్గొని తమ ఓట్లను కాంగ్రెసుకే వేసి దేశ సౌభాగ్యానికి తోడ్పడ గలరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు నరేంద్రజీ.

రేడియో

హైద్రాబాద్

[illegible] మీటర్లు (720 కిలోసై)

మంగళవారం, మార్చి 12

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-00 కె-వా, 7-15 కార్యక్రమ వివరణ టి-కె- పద్మనాభన్, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8 15 హిం-వా, 8-30 ఎస్- నరహరి.తబ్లా, 8 45 ఎస్-బి- రత్నమ్: భజన్,గీత్, 9-00 వ్రత్యేకనమూస్తి-

మ॥ 12 30 మిళ్రి మాధురి (రి) 12-50 మ వా, 1-00 సితార్ (రి), 1-10 గీతమంజరి(రి), 1-50 కె-వా, 2-00 ప్రసార సమాప్తి-

సా॥ 5 30ఇంద్రా ఖాదియా:, భజన్, 5-40 స్థానిక వ్రత్రికటనలు, 5-45 హిందూస్థానీ సంగీత పాఠము 6-00 గీతావళి, 6-15 సుగమసంగీత్ (ఎ-రి), 6-30 గ్రామసీమ మొక్కల పెంపకములో కొత్త పద్ధతులు ప్రసంగము ఎమ్- జి పరీ జాకాయత్, గీతావళి. ఎ- సుబ్బులక్ష్మి, వార్తలు, అభిప్రాయాలు, జి కాయ ధారణ, వాతావరణము, 7-00 కె-వా, 7-15 గ్రామసీమ వివరణ సమీక్ష, గీతావళి: ఎ- సుబ్బులక్ష్మి, 7-30 ప్రసంగము (హిందీ), 7-45 అక్బర్ కాలత్ మిలా- శోకతల ఉత్తరాలకు జవాబులు (హిందీ-ఉర్దూ), 7-50 ఇంద్రా ఖాదియా: గీత్, 8-00 శ్రీ జి జి మహాలేశ్వర్‌కర్: ఖయాల్ మధుమంతీ విలంబిత్ (ఏక్‌తాల్), ధ్రుత్ (తీన్‌తాల్), 8-30 జి-జి- పద్మనాభన్, 9-00 అం-వా, 9-15 ఉ వా, 9-30 రూపకము (ఉర్దూ), 10-00 శ్రీ మహాలేశ్వర్‌కర్: ఖయాల్ విహాగ్ విలంబిత్ (ఏక్‌తాల్) ధ్రుత్ (తీన్‌తాల్) ఎస్ నరహరి.తబ్లా, 10-30 వ్రత్యేక సమాప్తి-

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6 30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తి సంగీత (ఎ-రి), 7-00 కె వా, 7- 15 సంగీత శిక్షణ 7-30 కె. బిస్మిల్లా సాహెబ్: నాదస్వరం 8- 00 అం. వా, 8- 15 వ్రత్యేక సమాప్తి.

సా॥ 5-30 కె- బిస్మిల్లా సాహెబ్: నాదస్వరం 6- 00 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6- 05 ప్రాంతీయ వార్తలు, 6- 15 గ్రామస్థుల కార్యక్రమము 7- 00 కె. వా, 7- 15 సాంఘిక సామ్యము: పరిణత మరియు పర్యవసానంగా సంతోషాడ చిరంజీవి 7- 30 వారెళ్ళ కేశవరావు: మయూరిత్ (ఎ రి-), వి. కమలాకర రావు మృదంగం 9- 00 అం. వా, 9-15 సాహిత్యమందిరి కథానిశాచిత్రము. 9-30 ఎం. వి. ఆర్. వా ద్య బృందము 10-00 టి. సాంబయ్య 10- 30 వ్రత్యేక సమాప్తి.

నారాయణగూడ బాలికల ఉన్నత పాఠశాల

హైదరాబాదు, మార్చి 8

నారాయణగూడ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ మరియు తలిదండ్రుల వార్షికోత్సవం మొన్న జరిగింది. కాలేజ్ పరిక్షకుల శాఖ సంయుక్త డైరెక్టర్ డా॥ ఆర్. వి- రావు అధ్యక్షతన జరిగింది.

డా॥ రావు తన ప్రసంగంలో విద్యా విషయంలో ఈ సంస్థ చేసిన కృషిని ప్రశంసించారు- ఈ పాఠశాల అభివృద్ధికి దోహదం చేసిన పద్మభూషణ మాదపాటి హనుమంతరావు, తదితరులకు అయన దోహదం అర్పించారు- నేటి ప్రజా జీవనంలో స్త్రీలపాత్రను విస్తరించి, స్త్రీలు కుటుంబ పోషణకుగాను కాంత డబ్బును సంపాదించే టట్లు దోహదం చేయడానికి విశ్వత్వం కొన్ని అవకాశాలిక్కల్పించి నదని అయన అన్నారు. బీదస్త్రీలకు ఆర్థిక సహాయాన్ని చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినదని అయన అన్నారు-

బాలికల ప్రాంగణములో ఉత్సవం ప్రారంభమైనది. కుమారి కె శకుంతల అతిథులను అభ్యర్థించినది- పాత విద్యార్థినీసంఘ కార్యదర్శిని శ్రీమతి ఎస్- బి- రత్నకుమారి వందన సమర్పణం చేశారు-

కాంగ్రెసువిజయాలు

మద్రాసు, మార్చి 10

దేశంలోని వివిధ రాష్ట్రాలలో నేడు కొత్తగా ప్రకటించబడిన ఫలితాలు కాంగ్రెసుకు మరింత విజయాన్ని చేకూర్చాయి. మద్రాసు శాసనసభలో యిప్పటికి ఫలితాలు వెల్లడింపబడిన 95 స్థానాలలో కాంగ్రెసుకు 69, సి- ఆర్, పి- కె 7, కమ్యూనిస్టులకు 2, స్వతంత్రులకు 8, డి-ఎం- కె కు 5, ఫార్వర్డ్‌బ్లాక్‌కు 3, ప్రజాసోషలిస్టుపార్టీకి 1 స్థానాలు వచ్చినవి.

ఇతరకు ఐదుగురు మహిళలు రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు.

పంజాబ్ మంత్రి ఓటమి

చండిఘడ్, మార్చి 10

పంజాబ్ శాసనసభలో కాంగ్రెసుకు పరిపూర్ణమెజారిటీ లభించినా, పంజాబ్ ప్లానింగ్ మంత్రి, మాజీముఖ్యమంత్రి శ్రీ బిక్ఖాన్ ఒక స్వతంత్రఅభ్యర్థి చేతిలో ఓడిపోయాడు- సుమారు ద్విసభ్యనియోజకవర్గంలో జనరల్ సీటులో స్వతంత్ర అభ్యర్థి శ్రీ మహేందర్ సింగ్‌కు 41,248 ఓట్లుగాగా శ్రీ బిక్ఖాన్‌కు 31,141 ఓట్లు వచ్చినవి- ఒకే మ్యూనిస్టుఅభ్యర్థి, మరో స్వతంత్రఅభ్యర్థి కూడ పోటీచేశారు- రిజర్వుడుసీటుకు మాత్రం కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ ప్రీతంసింగ్ సాహెల్ 28,248 ఓట్లనుపొంది గెలుపొందారు.

ఉపమంత్రి రాజీనామా

జలంధర్ నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి స్వతంత్రఅభ్యర్థి చేతిలో ఓడిపోయిన ఉపమంత్రి శ్రీరాంకృష్ణన్ నేడు రాజీనామా యిచ్చారు.

నేటి రాత్రి నేటి రాత్రి

పొన్నలూరి బ్రదర్స్ వారి

భాగ్యరేఖ



తారాగణం:- యన్. టి. రామారావు- జమున- రేలంగి- జానకి- రమణారెడ్డి- పి. యస్. ఆర్. సూర్యకాంతం- నాగభూషణం- అల్లరామ లింగయ్య- యి. వి. సరోజ- మొ॥

మ్యూజిక్:- నాగేశ్వర్‌రావు.

దర్శకత్వం:- బి. యన్. రెడ్డి.

ప్యాలెస్ హైద్రాబాదు. (మొదటిసారి తెలుగు చిత్రము తెరపైకి తెబడినది.)

అజంతా సికింద్రాబాద్.

చౌదరి వరంగల్.

నేడు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

(Trupix) (పూర్ణా రిలీజ్)

నేటి రాత్రి 6 వ సంయుక్త వారము. నేటి రాత్రి

కెంపురాజ్ వారి కానుక

"సలదమయంతి"

(తెలుగు)

తా॥ భానుమతి- కెంపురాజ్- రేలంగి- నాగయ్య- ముక్కామల- సీత-

కమల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్. లక్ష్మి వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

(Cima) పూర్ణారిలీజ్.

శనివారము (16-3-57)

గొప్ప విడుదల.

శ్రావ్యమైన సంగీతము, భావాన నృత్యములతో నిండినకత్తము కథానిశాచిత్రము.

గౌతం పిక్చర్స్ సమర్పించు

వేగుచుక్క

[తెలుగు]

తా: వైజయంతిమాల, నాగయ్య, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, ఆర్. నాగేశ్వర్ రావు, శివాజిగణేశన్, జమునీగణేశన్, రాజసులోచన.

దర్శకత్వం. టి. ఆర్. రఘునాథ్.

రాహత్‌మహల్ హైదరాబాద్. మినర్వా సికింద్రాబాద్. లక్ష్మి వరంగల్.

(Trupix) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

నేడు సా॥ 3-30 గం॥ చూడండి.

సినీమా ప్రేక్షకులందరు "బారిష్" చాల గొప్పదని ఓటు చేసినారు.

నేడు కూడ "బారిష్" కు ఓటు చేయండి.

అలంకార్ చిత్రా వారి 'బారిష్'

జంటనగరములో ఈ రోజు ఉన్న చిత్రములలోకల్ల గొప్ప వినోదకరమైన చిత్రము

ఎందుకనగా:-

దేవానంద్. వృత్తిలో అపాయము.
నూతన్: ఆమెచూపులలో హత్యలు.
అన్వర్ విరోధికి విరోధి, స్నేహితునకు స్నేహితుడు.
హెలన్: హోటల్- హోటల్- హోటెస్సు.
శంకర్ ముఖర్జీ: డబ్బుకంటె మానవసంబంధమైన విలువలు చాల గొప్పవి.
సి. రాంచంద్ర. మిస్టర్ జాన్, ఓబాబాఖాన్, యెలాలా రేషందర్.
రాజేంద్ర క్రిష్ణ: దానె దానెపె లిఖాహై, ఖానెవాలేకా నామ్.

ఒకే వ్యయము:

అశోక్ హైద్రాబాద్. దీపక్ మహల్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్,

కాంప్లిమెంటరీలు పూర్తిగా అపివేయబడినవి.

(Trupix) విజయ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

Edited Printed Published by N Narottam Reddy MA For the Golkonda Press, Ltd. at the Golkonda Hyderabad Dn